అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును. సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల
వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు,
యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణుల మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

సంపుటి : 17 సంచిక : 240 | 10-10-2025 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## నోటికాడ ముద్ద లాగేసుకున్నారు

నోటిఫికేషన్ ఇచ్చాక స్టే ఎలా ఇస్తారు
సుప్రీం తీర్పును పట్టించుకోని హైకోర్టు
రిజర్వేషన్లపై సిఎం రేవంత్ స్పష్టం చేయాలి
లేకుంటే తెలంగాణ బంద్‌తో సత్తా చాటుతాం
బిజెపి ఎంపి, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య

2 లో..

# స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

- బిసి రిజర్వేషన్ల జీవో 9పై హైకోర్టు స్టే
- నోటిఫికేషన్ పైనా స్టే విధిస్తూ ఆదేశాలు
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- రెండురోజుల పాటు హైకోర్టులో సమగ్ర వాదనలు
- నోటిఫికేషన్ ఇచ్చాక కోర్టులు జోక్యం చేసుకోరాదన్న ఎజి

వివరాలు 2 లో..

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది.స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీఓ 9పై హైకోర్టు స్టే విధించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. ఈ మేరకు బీసీ రిజర్వే షన్లపై విచారణను 4 వారాలపాటు వాయిదా వేసింది. అనంతరం రెండు వారాల్లోపు అన్ని పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. గురు వారం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండో రోజు వాదనలు జరిగాయి.








## ముంబైలో బ్రిటన్ ప్రధాని స్టార్మరుకు మోడీ స్వాగతం

ఇరుదేశాల సంబంధాలు బలోపేతంపై స్టార్మర్ వ్యాఖ్యలు
భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని కితాబు

3 లో..



## ఆరు గ్యారంటీల తరహాలోనే 42 శాతం డ్రామాలు

55 ఏళ్లు అధికారంలో ఉన్నా బిసిలకు మొండిచేయి
సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

2 లో..

## ఆర్టీసిని విధ్వంసం చేసిందే బిఆర్‌ఎస్ ప్రభుత్వం: ఎమ్మెల్సీ అద్దంకి



హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఆర్టీసిని విధ్వంసం చేసిందే బిఆర్‌ఎస్ ప్రభుత్వమని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఫైర్ అయ్యారు. మళ్లీ నేడు వారు చార్జీల పెంపు, ఆర్టీసి కార్మికుల కష్టనష్టాలపై మాట్లాడుతుంటే నవ్వొస్తుందని ఆయన అన్నారు. గురువారం అద్దంకి విలేకరులతో మాట్లాడుతూ నాడు 40 రోజుల పాటు ఆర్టీసి ఉద్యోగులు సమ్మె చేస్తే పట్టించుకోని బిఆర్‌ఎస్ నాయకులకు ఆర్టీసి గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా అని అద్దంకి ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సిఎం రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు ఆర్టీసిని క్రమంగా ప్రభుత్వ పరం చేయాలని ఆలోచన ఉన్న సమయంలో బిఆర్‌ఎస్ నేతలు గందరగోళం సృష్టించడం సిగ్గుచేటని ఆయన అన్నారు. నేడు ఆర్టీసి నిలబడిందని, ఉద్యోగుల్లో విశ్వాసం పెరిగిందంటే అందుకు ప్రధాన కారణం సిఎం రేవంత్ రెడ్డి అని అద్దంకి దయాకర్ బిఆర్‌ఎస్ నాయకులపై ధ్వజమెత్తారు.

## బిఆర్‌ఎస్, బిజెపిల ద్రోహం

చట్టం చేకుండా అడ్డుకున్న రెండు పార్టీలు
మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9తో పాటు స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే విధించించడంపై కాంగ్రెస్ నేతలు స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎవరు చేయలేని సాహసం చేసిందని వ్యవసాయ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బిసి బిల్లును అడ్డుకున్నదే బిజెపి అన్నారు. బిజెపిని నిలదీయమాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటింటికి తిరిగి కులగణనం చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల రూపొందించామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ – బీజేపీ ఒక్కటై బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం 42 శాతం బీసీల రిజర్వేషన్ కు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. బీసీలకు న్యాయం జరగాలనిఅభిప్రాయపడ్డారు.

## 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

బిఆర్‌ఎస్, బిజెపిలకు చిత్తశుద్ధి లేదన్న పిసిసి చీఫ్



హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అందరికీ తెలుసని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. దేశంలోనే తొలిసారి కులగణన చేసింది తమ ప్రభుత్వమేనని చెప్పారు. బీసీల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలను వాళ్లు గమనిస్తున్నారని చెప్పారు. బీసీలకు మేలు చేయడాన్ని భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు.

## తప్పులను కప్పిపుచ్చుకునే యత్నం

సిఎం రేవంత్‌పై అర్వింద్ ఫైర్



హైదరాబాద్,

సిఎం రేవంత్ రెడ్డి బీసీ రాజకీయాలను ఉపయోగించి దద్దమ్మ పాలనను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ ఎంపీ అరవింద్ ధర్మపురి ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఒక విధంగా మాటలు చెప్పి, తర్వాత మరో విధంగా ప్రవర్తించడం రేవంత్ రెడ్డికి కొత్త విషయమేమీ కాదు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ తెలంగాణ రాజకీయాలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. బిసి రిజర్వేషన్ల విషయంలో ఎందుకు సక్రమంగా వ్యవహరించలేదని అరవింద్ ప్రశ్నించారు, కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్‌ను లోపల ఎందుకు ఉంచలేదు, కేటీఆర్‌ను లోపల ఎందుకు ఉంచలేదు, కవిత రాజీనామాను ఎందుకు ఆమోదించకపోతున్నారని ప్రశ్నించారు.



## సర్కార్ నడవట్లేదు.. సర్కస్ నడుపుతున్నారు

బస్‌ఛార్జీల పెంపుతో కుటుంబాలపై భారం
మహిళలకు ఉచితబస్సు..మగాళ్లపై ఛార్జీల భారం
బస్ భవన్ వద్ద బిఆర్‌ఎస్ నేతల ఆందోళన
ఎండి నాగిరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన కెటిఆర్

2 లో..

## మొక్కజొన్న పంటకు మద్దతు ధర

ప్రభుత్వమే సేకరించాలని నిర్ణయం

తెలంగాణలో మొక్కజొన్న రైతులకు శుభవార్త. మొక్కజొన్న పంటను మద్దతు ధరకు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.



2 లో..

# నోటికాడ ముద్ద లాగేసుకున్నారు

### నోటిఫికేషన్ ఇచ్చాక స్టే ఎలా ఇస్తారు

### సుప్రీం తీర్పును పట్టించుకోని హైకోర్టు

### రిజర్వేషన్లపై సిఎం రేవంత్ స్పష్టం చేయాలి

### లేకుంటే తెలంగాణ బంద్‌తో సత్తా చాటుతాం

### బిజెపి ఎంపి, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించడంపై బిజెపి రాజ్యసభ సభ్యుడు,.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మండిపడ్డారు. ఈ సందర్భంగా హైకోర్టు వద్ద ఆర్.కృష్ణయ్య మీడియాతో మాట్లాడారు..బీసీల నోటికాడ ముద్దను ఆపారని ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తొందరపాటు చర్యలతో అన్యాయం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ స్పందన చూశాక బంద్‌కు పిలుపునిస్తామని పేర్కొన్నారు. కొంతమంది బీసీలకు పదవులు వస్తుంటే ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. త్వరలో బీసీల సత్తా ఏంటో చూపిస్తామని ఆర్.కృష్ణయ్య ధీమా వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సాయంత్రంలోగా స్పందించక పోతే తెలంగాణ బంద్‌కు పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియను రెండు వారాల పాటు ఆపడమనేది దురదృష్టకరం. ఎందుకంటే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎన్నికలను ఆపొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా రెండు వారాల పాటు ఎన్నికలను వాయిదా వేయడం తాము తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 56 శాతం బీసీ ప్రజల హక్కులకు విఘాతం కలిగిస్తుంది. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. నోటికాడి అన్నం ముద్దను లాక్కున్నారు. నిన్నటి నుంచి విచారణ జరిపిన కోర్టు.. మరో రెండు రోజులు సమయం తీసుకుని ఇంకా విస్తృతంగా విచారణ చేపట్టాల్సి ఉండేదన్నారు. ఎందుకు ఆదరబాదరగా స్టే విధించాల్సి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం అని ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. ఈరోజు సాయంత్రంలోగా ప్రభుత్వం స్పందన ఏంటో చూస్తాం. తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చి రాష్టాన్ని స్తంభింపజేస్తామని హెచ్చరించారు. బీసీల్లో ఏంతో చైతన్యం వచ్చింది.. ఊరురా స్పందన తెలుపుతాం. సీఎం ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. సాయంత్రంలోగా ప్రకటించాలి. లేదంటే పెద్ద ఎత్తున బంద్ నిర్వహిస్తాం. దేశాన్ని కదిలించేలా బంద్ ఉంటుంది. ఏం తమాషాగా ఉందా..? బీసీలంటే అంత చులకనగా ఉందా..? ముఖ్యమంత్రి పదవులు రావు మంత్రి పదవులు రావు.. లేక లేక సర్పంచ్ అవకాశం వస్తే వాటిని కూడా లాగేసుకోవడం సరికాదు. ఈ సమాజంలో బీసీల సత్తా ఏంటో చూపిస్తాం. స్టే విధించడం చాలా దురదృష్టకరం. రేపట్నుంచి రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు.

# గవర్నర్ సంతకం చేయకుంటే చట్టం అయినట్లే

### 57.6 శాతం ఉన్న జనాభాకు 42 శాతం రిజర్వేషన్లు

### తమిళనాడు ఘటనలను ఉదాహరించిన ఎజి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

గవర్నర్ బిల్లును పాస్ చేయకుంటే చట్టంగా మారినట్టేనని అడ్వకేట్ జనర్ సుదర్శన్ రెడ్డి ధర్మాసనం ముందు వాదించారు. ఇందుకు తమిళనాడు ఉదాహరణను ఆయన చూపారు. బీసీ కుల గణనపై అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని.. స్వాతంత్ర్యం తర్వాత సమగ్ర కులగణన సర్వే తెలంగాణలోనే జరిగిందని చెప్పారు. ఈ సర్వేపై ఎవరూ అభ్యంతరం వ్యక్తం చేయలేదని.. బీసీ జనభా 57.6 శాతం ఉన్నారంటే ఎవరూ కాదనడం లేదని.. 57.6 శాతం జనాభా ఉన్నా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఏజీ చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుందని, రాజకీయ వెనుకబాటుతనం ఉందని అసెంబ్లీ గుర్తించి తీర్మానం చేసిందని.. గ్రామీణ, పట్టణ సంస్థల్లో బీసీలకు 42 శాతం ఇవ్వాలని అసెంబ్లీ నిర్ణయం తీసుకుందన్నారు. గడువులోగా గవర్నర్ ఆమోదించకపోతే చట్టంగా భావించాల్సి ఉంటుందని.. తమిళనాడు ప్రభుత్వం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నోటిపై చేయాల్సిన అవసరం లేదని కోర్టుకు తెలిపారు. అసెంబ్లీ చేసిన చట్టానికి సూత్రప్రాయ ఆమోదం ఉందని.. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం చట్టానికి సూత్రప్రాయ ఆమోదం ఉందన్నారు. ఇది రాష్ట్ర ప్రజల కోరిక అని.. దాన్ని అసెంబ్లీ ఆమోదించిందన్నారు. శాస్త్రీయ పద్ధతిలో కులగణన సర్వే జరిగిందని.. సర్వేలో అన్ని కులాల లెక్కలు తేలాయన్నారు. బీసీ సబ్ కేటగిరిల వారీగా వివరాలు సర్వేలో తేలాయన్నారు. సర్వేలో అగ్రవర్ణాల లెక్కలు బయటకు వచ్చాయన్నారు. బీసీల్లో రాజకీయ వెనుకబాటుతనం ఉందని గుర్తించే.. అసెంబ్లీ తీర్మానం చేసిందన్నారు. అసెంబ్లీ చేసిన చట్టానికి సూత్రప్రాయ ఆమోదం ఉంది. ఇది రాష్ట్ర ప్రజల కోరిక. దాన్ని అసెంబ్లీ ఆమోదించింది. శాస్త్రీయ పద్ధతిలో కులగణన సర్వే జరిగింది. సర్వేలో అన్ని కులాల లెక్కలు తెలిశాయి. బీసీల్లోని సబ్ కేటగిరీల వారీగా వివరాలు సర్వేలో తేలాయి. అగ్రవర్ణాల లెక్కలు కూడా బయటకు వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారు. అది తప్పని ఏజీ పేర్కొన్నారు. నోటిఫికేషన్ ప్రతులను ధర్మాసనం ముందుంచారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత న్యాయస్థానాల జోక్యం ఉండబోదని వాదించారు. ఈ అంశాన్ని సుప్రీం కోర్టు కూడా స్పష్టం చేసినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. మరో న్యాయవాది రవివర్మ తన వాదనలు వినిపిస్తూ... రాజ్యాంగంలో రిజర్వేషన్లపై ఎక్కడా 50శాతం సీలింగ్ లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు కలిపి 85 శాతం జనాభా ఉన్నారని, 85 శాతం జనాభాకు 42 శాతంతో కలిపి 67 శాతమే రిజర్వేషన్లు ఇస్తున్నామని వివరించారు. 15 శాతం జనాభాకు 33 శాతం ఓపెన్‌గానే ఉందన్నారు. వాదనలు విన్న ధర్మాసనం ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9పై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# ఆరు గ్యారంటీల తరహాలోనే 42శాతం డ్రామాలు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఆరు గ్యారంటీల తరహాలోనే 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. 55 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా? అంటూ ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే మీ కాంగ్రెస్ నేతలు జాతీయ నాయకులతో ఢిల్లీ వేదికగా కొట్లాడాలని హితవు పలికారు. కలిసి వచ్చేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయన్నారు. 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన సీఎం రేవంత్‌రెడ్డి.. గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేశారు తప్పా.. బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ధి ప్రదర్శించలేదని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం, 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్ట బద్దత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన రేవంత్‌రెడ్డి తెలివిగా దాన్ని పక్క దోవ పట్టించారని.. కాలయాపన చేశారన్నారు.

# సర్కార్ నడవట్లేదు..సర్కస్ నడుపుతున్నారు

### బస్‌ఛార్జీల పెంపుతో కుటుంబాలపై భారం

### మహిళలకు ఉచితబస్సు..మగాళ్లపై ఛార్జీల భారం









### బస్ భవన్ వద్ద బిఆర్ఎస్ నేతల ఆందోళన

### ఎండి నాగిరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన కెటిఆర్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

రాష్ట్రంలో సర్కారు నడపట్లేదు.. సర్కస్ నడుపుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. బస్ భవన్ వద్ద నిరసనలో భాగంగా ఆయన మాట్లాడారు. ఉదయం మా పార్టీ నేతలను గృహ నిర్బంధం చేశారు.. తర్వాత వెళ్లవచ్చన్నారు. ఇక్కడికి వచ్చాక మళ్లీ అరెస్టు చేస్తున్నారు. ఏం చేస్తున్నారో అర్థం కావట్లేదు. ఉచిత బస్సు పథకం పెట్టి ఆర్టీసీని నష్టాల్లోకి నెట్టారు. ఆ నష్టాలను భరించాల్సింది ప్రభుత్వమే. మహిళలకు ఉచిత బస్సు కల్పించి.. పురుషులకు రెట్టింపు వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో కుటుంబంపై టికెట్ ధరల భారం పెరిగింది. ఆర్టీసీ బస్సు పాసుల ధరలు 25 శాతం పెంచారు. మెట్రో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీని తరిమేశారు. మెట్రో, ఆర్టీసీ లేకుండా మొత్తం ప్రైవేటుపరం చేసే కుట్ర జరుగుతోందని కేటీఆర్ అన్నారు. అనంతరం బస్ భవన్‌లో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి భారత రాష్ట్ర సమితి నేతలు వినతిపత్రం అందజేశారు. కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు తదితరులు వెళ్లారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ చలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందస్తు చర్యల్లో భాగంగా పలువురు గులాబీ నేతలను గృహనిర్బంధం చేసారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే వివేకానంద గౌడ్, శంభీర్ పూర్ రాజు, సాయిబాబా తదితరులను కూడా గృహనిర్బంధం చేశారు. ఇక మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కూడా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని చలో బస్ బవన్ కార్యక్రమానికి బయలుదేరుతున్న సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు అడ్డుకొని గృహనిర్బంధం చేశారు. అంతేకాకుండా... బీఆర్ఎస్ బస్ భవన్ పిలుపు నేపథ్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని బస్ భవన్ వద్ద పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

### బిసి రిజర్వేషన్ల జీవో 9పై హైకోర్టు స్టే

### నోటిఫికేషన్ పైనా స్టే విధిస్తూ ఆదేశాలు

### కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం

### రెండురోజుల పాటు హైకోర్టులో సమగ్ర వాదనలు

### నోటిఫికేషన్ ఇచ్చాక కోర్టులు జోక్యం చేసుకోరాదన్న ఎజి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది.స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీఓ 9పై హైకోర్టు స్టే విధించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై విచారణను 4 వారాలపాటు వాయిదా వేసింది. అనంతరం రెండు వారాల్లోపు అన్ని పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. గురువారం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండో రోజు వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం.. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. అయితే, జీవో 9 విడుదల అనంతరం హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు బుధవారం పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టి నేటికి వాయిదా వేసింది. ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన ధర్మసనం.. ప్రభుత్వం తరపు వాదనలు విని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ తాత్కాలికంగా నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తరపున సమగ్రమైన కౌంటర్‌ను దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత.. రెండు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లకు సూచించింది. హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై స్టే ఇచ్చింది. రిజర్వేషన్ల అంశంపై విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. నాలుగు బీసీ రిజర్వేషన్లపై రెండురోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గురువారమే స్థానిక సంస్థల ఎన్నికల కోసం నోటిఫికేషన్ విలువడింది. నోటిఫికేషన్‌పై సైతం హైకోర్టు స్టే విధించింది. దాంతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోనున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కోసం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జీవో నంబర్ 9ని జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ బుట్టెంబారి మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా ఆర్ కృష్ణయ్య, వీ హన్మంతరావుతో పాటు పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. ఆయా అన్ని పిటిషన్లను సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ ప్రారంభించింది. తాజాగా రిజర్వేషన్ల అంశంపై గురువారం సైతం వాదనలు కొనసాగాయి. ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడిందని కోర్టుకు చెప్పారు. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారని.. అది తప్పని ఏజీ చెప్పారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పత్రులను ఏజీ ధర్మాసనం ఎదుట ఉంచారు. నోటిఫికేషన్ వచ్చాక న్యాయస్థానాల జోక్యం ఉండదని.. నోటిఫికేషన్ వచ్చాక జోక్యం చేయొద్దని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. అయితే, రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని పిటిషనర్లు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రెండువారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లు, ప్రభుత్వానికి నాలుగు వారాలు సమయం ఇచ్చింది. మళ్లీ నాలుగు వారాల తర్వాత రిజర్వేషన్ల అంశంపై విచారణ జరుగనున్నది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండు రోజుల పాటు సుదీర్ఘ వాదనలు జరిగాయి.ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు.

# మొక్కజొన్న పంటకు మద్దతు ధర

### ప్రభుత్వమే సేకరించాలని నిర్ణయం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణలో మొక్కజొన్న రైతులకు శుభవార్త. మొక్కజొన్న పంటను మద్దతు ధరకు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం రైతుల్లో ఆనందాన్ని నింపింది. మొక్కజొన్న పంట సేకరణ అంశంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. రైతుల సమస్యలను వివరించి, మద్దతు ధరకు కొనుగోళ్లను ప్రారం భించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది కూడా కేంద్రం సహకారం లేకుండానే సుమారు 160 కోట్ల వ్యయంతో మొక్కజొన్న, జొన్న పంటలను మద్ధతు ధరకు సేకరించింది. రైతులను నష్టాల నుండి రక్షించేందుకు ఇదే విధానాన్ని ఈసారి కూడా కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పెసర, మినుము, సోయా చిక్కుడు, కంది, వేరుశనగ వంటి పంటలను సేకరించడంలో కేంద్ర ప్రభుత్వం 25శాతం సీలింగ్ విధించింది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఆ పరిమితిని మించి పంటల సేకరణ కొనసాగిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని మరోసారి కోరింది.. కేవలం మద్ధతు ధర ప్రకటించి వదిలేయడం కాకుండా, మొక్కజొన్న, జొన్న పంటల కొనుగోలుకు రాష్ట్రానికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది. అలాగే, మిగతా పంటలపై ఉన్న 25 శాతం సీలింగ్‌ను పూర్తిగా ఎత్తివేయాలని కూడా రాష్ట్రం కోరింది. రైతుల ఆదాయాన్ని రక్షించడానికి, పంటలకు న్యాయమైన ధరలు లభించేలా చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల తెలిపారు.

# అక్రమంగా తిష్టవేసిన బంగ్లాదేశీయులు

### 28మందిని అరెస్ట్ చేసిన పోలీసులు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

: ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత ప్రభుత్వం.. దేశంలోని అక్రమ వలసదారుల ఏరివేత పై ఢిల్లీ పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. నివాసితుల సంక్షేమ సంఘాలను విదేశీ దేశాలకు స్థలాలను నియమించడం లేదా అద్దెకు ఇవ్వడం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. 'అక్రమ బంగ్లాదేశ్ వలసదారుల'పై పెద్ద ఎత్తున దాడిలో భాగంగా మూడు వేర్వేరు జిల్లాల్లో 28 మందిని అరెస్ట్ చేశారు. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా.. ఆగ్నేయ పోలీసు జిల్లాలో ఇద్దరు మైనర్లతో సహా 11 మంది అక్రమ వలసదారులను అదుపులోకి తీసుకున్నారు. రాజధానిలో అక్రమంగా నివసిస్తున్న 13 మంది బంగ్లాదేశ్ జాతీయులను దక్షిణ జిల్లాలో అదుపులోకి తీసుకున్నారు.

# బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం

### సిఎం రేవంత్‌తో చర్చించి

### తదుపరి కార్యాచరణ

### మంత్రి వాకిటి శ్రీహరి వ్యాఖ్య

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్9 అమలుపై హైకోర్టు స్టే విధించిన క్రమంలో తదుపరి కార్యాచరణ చేపడతామని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఉన్నత న్యాయస్థానం నిర్ణయంతో బీసీల నోటి వద్ద ముద్ద లాగేసినట్లయిందని మంత్రి వాకిటి శ్రీహరి వ్యాఖ్యానించారు. బీసీలు నిరాశ చెందాల్సిన అవసరం లేదని, 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరతామన్నారు. కోర్టు తీర్పు కాపీ చూసిన తర్వాత ఎలా ముందుకెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. హైకోర్టు తీర్పు కాపీ వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డితో చర్చిస్తాం. సుప్రీం కోర్టుకు వెళ్లడంపై నిర్ణయం తీసుకుంటాం. కోర్టులో కేసులు వేయించింది భారత రాష్ట్ర సమితే. భాజపాతో కుమ్మక్కై బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంది. హైకోర్టు స్టే ఇవ్వకుండా ఉండేందుకు ఎంతో ప్రయత్నించాం అని వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.స్థానిక ఎన్నికలకు హైకోర్టు స్టే విధించడంపై మంత్రి వాకిటి శ్రీహరి స్పందించారు. బీసీలకు 42 శాతంపై అన్ని పార్టీలు మద్దతు ఇచ్చిన కూడా స్టే విధించడం విచారకరమని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ కొలిక్కి వచ్చిందనుకున్నాం.. కానీ కోర్టు తీర్పు ఊహించలేదని చెప్పారు. ఎక్కడ ఇబ్బంది లేకుండా కులగణన పూర్తి చేసి బీసీ రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. బీసీల నోటి కాడ కూడు లాగేయడం శోచనీయమని పేర్కొన్నారు. నోటి కాడ ముద్ద ఎవరు లాగేసారో కోర్ట్ తీర్పు కాపీ వచ్చాక చెబుతామని హెచ్చరించారు. 42 శాతం బీసీల రిజర్వేషన్ కు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. బీసీ బిడ్డలు అధైర్య పడాల్సిన అవసరం లేదని. .కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బీసీ రిజర్వేషన్ బిల్లును రెండు సభల్లో పాస్ చేసి గవర్నర్ కు పంపించామని.. గవర్నర్ బిల్లు పాస్ చేయకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సిజెఐ గవాయ్‌పై దాడి యత్నం కేసు

## రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసిన బార్ అసోసియేషన్

## సుప్రీంలో ఎంట్రీని నిధిస్తూ ప్రకటన విడుదల

**న్యూఢిల్లీ,**

సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడికి పాల్పడిన న్యాయవాది రాకేశ్ కిశోర్‌పై సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ చర్యలు ప్రారంభించింది. రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసింది. దీంతోపాటు న్యాయస్థానం ప్రాంగణంలోకి కూడా ప్రవేశించకుండా ఆయన ఎంట్రీ కార్డును రద్దు చేసింది. తాజా ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై ఓ న్యాయవాది దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఇలాంటి అస్థిరమైన ప్రవర్తన కోర్టు అధికారికి పూర్తిగా తగదని, వృత్తిపరమైన నీతిని తీవ్రంగా ఉల్లంఘించడమేనని పేర్కొంది. సుప్రీంకోర్టు గౌరవాన్ని కూడా కాలరాయడమేనని తెలిపింది. న్యాయవాది రాకేశ్ కిశోర్ చేసిన దాడి స్వతంత్ర న్యాయవ్యవస్థపై.. పవిత్రమైన కోర్టు గది కార్యకలాపాలపై జరిగిన ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. కాగా.. ఘటన నేపథ్యంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రాకేశ్ కిశోర్ లాయర్ లైసెన్స్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఓ కేసు విచారణ సమయంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై లాయర్ కిశోర్ తన కాలి బూటుతో దాడికి యత్నించారు. భద్రతా సిబ్బంది అప్రమత్తమై దాన్ని అడ్డుకొని ఆయన్ను బయటకు తరలించారు. ఈ క్రమంలో ఆయన 'సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదు' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీజేఐ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. ఈ ఘటనను ప్రధాని మోదీతో సహా పలు రాజకీయ పార్టీల అగ్రనేతలు, న్యాయవాదుల సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

# శ్రీలంక నేవీ అదుపులో 30మంది తమిళ జాలర్లు

## తమ జలాల్లోకి ప్రవేశించడంతో అదుపులోకి తీసుకున్న నేవీ

**కొలంబో,**

అంతర్జాతీయ జలాల్లో వేటాడారనే అరోపణలతో శ్రీలంక నేవీ 30 మంది తమిళనాడు మత్స్యకారులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు గురువారం తెలిపారు. నాలుగు ట్రాలర్లను స్వాధీనం చేసుకున్నారని అన్నారు. తర్వాత వారిని అధికారికంగా అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. తమిళనాడు మత్స్యశాఖ సమాచారం ప్రకారం.. బుధవారం ఉదయం రామేశ్వరం జెట్టీ నుండి 339 పడవలకు టోకెన్లు జారీ అయ్యాయి. తంగచిమడం, రామేశ్వరం మరియు ఇతర ప్రాంతాల నుడి మత్స్యకారులు సముద్రంలోకి ప్రవేశించారు. రాత్రి 8.00 గంటల ప్రాంతంలో, పాక్ సరిహద్దు వెంబడి నిఘా విధుల్లో ఉన్న శ్రీలంక నేవీ సిబ్బంది మత్స్యకారులను అదుపులోకి తీసుకుని, వారి పడవలను, వారు పట్టిన చేపలను స్వాధీనం చేసుకున్నారు. వారందరినీ శ్రీలంక నావల్ పోర్ట్‌కు తీసుకువెళ్లి, తర్వాత అరెస్ట్ చేశారు. ఈ అరెస్టులను మత్స్యకారుల నేత జేసు రాజా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే శ్రీలంక ప్రభుత్వంతో మాట్లాడి వారి విడుదలను నిర్ధారించాలని డిమాండ్ చేశారు. ఇది మత్స్యకారుల మనుగడ, జీవనోపాధికి సంబంధించిన ప్రశ్న అని, మౌన ప్రేక్షకుల్లా వ్యవహరించడం సరికాదని కేంద్రాన్ని నిలదీశారు. శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, ఓడలతో సహా వారిని వెనక్కి తీసుకురావాలని మరో మత్స్యకార నేత అన్నారు.

# 20న తిరుమలలో దీపావళి ఆస్థానం

## ఆర్జిత సేవలను రద్దు చేసిన టిటిడి

**తిరుమల,**

తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా అక్టోబరు 20 తేదీన దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి ఆస్థానం కారణంగా అక్టోబరు 20న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.దీపావళి నాడు ఉదయం 7 నుండి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వా ర్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. కాగా సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

# లోకేశ్‌ను కలిసిన నంబూరి కుటుంబ సభ్యులు

## టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ

అమరావతి,

తెదేపా కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. పాల్వాయిగేట్ ఈవీఎం ధ్వంసం ఘటనలో తెదేపా నేత నంబూరి శేషగిరిరావు గట్టిగా పోరాడి అందరికీ స్ఫూర్తిగా నిలిచారని గుర్తుచేశారు. నంబూరి శేషగిరిరావు ఇటీవల గుండెపోటుతో మరణించిన నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులు గురువారం నారా లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మాచర్ల నియోజకవర్గంలోని పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో వైకాపా నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసం చేస్తుంటే నంబూరి శేషగిరిరావు ఎదురు తిరిగి పోరాడిన విషయం తెలిసిందే. ఇటీవల ఆయన మృతిచెందిన నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి నారా లోకేశ్ పిలిపించుకుని మాట్లాడారు. కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కుటుంబ బాధ్యతను వ్యక్తిగతంగా తాను తీసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు.

# ఇజ్రాయెల్,, హమాస్ మొదటి దశ శాంతి ఒప్పందం

## ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేశాయని

## ట్రంప్ వెల్లడి

## ట్రంప్ చొరవను స్వాగతించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,**



గాజాలో యుద్ధం ముగించేందుకు ఇజ్రాయెల్, హమాస్ మొదటి దశ శాంతి ఒప్పందానికి అంగీకరించాయని, ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేశాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ట్రంప్ శాంతి ప్రణాళికకు సంబంధించి మొదటి దశ ఒప్పందాన్ని స్వాగతించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు బలమైన నాయకత్వానికి ఇది అద్దంపడుతోందన్నారు. బందీలను విడుదల చేయడం, గాజా ప్రజలకు మెరుగైన మానవతా సాయం అందేలా చూడటం వల్ల శాశ్వత శాంతికి బాటలు పడతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఇజ్రాయెల్–హమాస్ మధ్య యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (ఆనీనిజీటె ఃుసబీపూ) 21 సూత్రాల శాంతి ఫార్ములాను సూచించిన సంగతి తెలిసిందే. దానిని భారత్, రష్యా, చైనా సహా పలు దేశాలు ఆహ్వానించాయి. తాజాగా ఆ దిశగా తొలి అడుగుపడిందని అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. గాజా మొదటి దశ శాంతి ఒప్పందానికి ఇజ్రాయెల్, హమాస్‌లు అంగీకరించినందుకు గర్వంగా ఉంది. ఈ నిర్ణయంతో హమాస్ చేతిలో బందీగా ఉన్నవారంతా త్వరలోనే విడుదల అవుతారు. ఇజ్రాయెల్ తన బలగాలను వెనక్కి తీసుకుంటుందని ప్రకటించారు. అలాగే సోమవారం బందీలు విడుదల కావొచ్చని చెప్పారు. అలాగే ఈ విషయంపై ఫోన్ కాల్‌లో ట్రంప్ మాట్లాడుతుంటే బందీల కుటుంబాలు ఆసక్తిగా వింటున్నట్లు ఉన్న ఒక వీడియోను వైట్‌హౌస్ పోస్ట్ చేసింది. శాంతి ఒప్పందాన్ని హమాస్ సైతం ధ్రువీకరించింది. గాజాలో యుద్ధానికి ముగింపు పలికేందుకు ఈ ఒప్పందం దోహదం చేస్తుందని పేర్కొంది. ఆక్రమిత ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ దళాల పూర్తి ఉపసంహరణ, మానవత సాయానికి అనుమతి, ఖైదీల మార్పిడి చోటుచేసుకోనుందని వెల్లడించింది. ఈ ఒప్పందం వేళ.. రష్యా స్పందించింది. ట్రంప్ అత్యున్నత ప్రతిపాదనలను చేసినట్లు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ అభివర్ణించారు. ఒప్పందంలో నిబంధనలకు అందరూ కట్టుబడి ఉండాలని, గాజాలోకి అన్నిరకాల నిత్యావసరాల సరఫరాలను కొనసాగించాలని ఐరాస పేర్కొంది. ఈ పరిణామాల వేళ అమెరికా అధ్యక్షుడు 'పీస్ ప్రెసిడెంట్' అని వైట్‌హౌస్ అభివర్ణించింది. ఆయన చేతిలో ఒక ౖ÷ల్ పట్టుకొని నడిచివస్తోన్న ఫొటోను షేర్ చేసింది. ఇదిలాఉంటే.. తనకు నోబెల్ శాంతి బహుమతిపై ఉన్న ఆశలను ట్రంప్ మరోసారి వ్యక్తంచేశారు. శాంతి బహుమతి విజేతను నార్వేజియన్ నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించనున్న నేపథ్యంలో దానిగురించి శ్వేతసౌధంలో రిపోర్టర్లతో మాట్లాడారు. నోబెల్ సంగతి తనకు తెలియదని, అయితే ఏడు యుద్ధాలు ఆపానని, ఎనిమిదో యుద్ధాన్ని కూడా ఆపబోతున్నట్లు చెప్పారు.

# ముంబైలో బ్రిటన్ ప్రధాని స్టార్మర్కు మోడీ స్వాగతం

## ఇరుదేశాల సంబంధాలు బలోపేతంపై స్టార్మర్ వ్యాఖ్యలు

## భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని కితాబు

**ముంబై,**





రెండు రోజుల పర్యటనలో భాగంగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ముంబయిలో ప్రధాని మోదీ–స్టార్మర్ భేటీ అయ్యారు. ఈ సమావేశం కోసం రాజ్‌భవన్‌కు వచ్చిన యూకే ప్రధానిని మోదీ స్వాగతించారు. దీనికి సంబంధించిన చిత్రాలను విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. రెండు దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం కలసికట్టుగా అని రాసుకొచ్చారు. జులైలో భారత్–బ్రిటన్ మధ్య 'స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం' (ఎఫ్‌టీఏ) కుదిరిన సంగతి తెలిసిందే. దీంతో ఇరుదేశాల ఉత్పత్తులకు పరస్పర మార్కెట్ ప్రవేశం సులభతరం అవుతుందని అప్పట్లో ఇరుదేశాలు ప్రకటించాయి. ఈ ఒప్పందం నేపథ్యంలోనే 125 మంది ప్రతినిధుల బృందంతో స్టార్మర్ భారత్‌కు వచ్చారు. 2028 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించబోతున్న భారత్‌తో బ్రిటన్ ఒప్పందం.. పురోభివృద్ధికి లాంచ్‌పాడ్‌గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఐరోపా సమాఖ్య(ఈయూ) నుంచి తాము వైదొలిగిన తర్వాత భారత్‌తో కుదిరిన ఒప్పందం కీలకమైందన్నారు. బ్రిటన్ ఎగుమతి చేస్తున్న ఉత్పత్తులపై భారత్ సగటు టారిఫ్ 15శాతం నుంచి 3 శాతానికి తగ్గనుందని యూకే ప్రభుత్వం వెల్లడించిన సంగతి తెలిసిందే. ద్వైపాక్షిక బంధాలను మరింత విస్తృతం చేయడంపై తాజాగా మోదీ–స్టార్మర్ చర్చలు జరుపుతున్నారు. ముంబయిలోని రాజ్‌భవన్‌లో ఇరు దేశాధినేతలు సమావేశం జరిపారు. అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టార్మర్ మాట్లాడుతూ.. భారత ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలను ప్రశంసించారు. ఈ ప్రయాణంలో తామూ భాగస్వామిగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. 2028 నాటికి మూడో ఆర్థికశక్తిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రధాని మోదీ నాయకత్వానికి అభినందనలు. ఇక్కడికొచ్చి ఈ పరిస్థితులు చూస్తుంటే మీరు లక్ష్యాన్ని చేరుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ ప్రయాణంలో మేమూ భాగం కావాలనుకుంటున్నాం. వికసిత్ భారత్ స్ఫూర్తితో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తోందన్న నమ్మకం ఉంది' అని కీర్ స్టార్మర్ ప్రశంసించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న అక్కసుతో ఇటీవల భారత్‌పై ట్రంప్ విరుచుకుపడిన సంగతి తెలిసిందే. రష్యా, భారత్..వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చుకునే అవకాశముందని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలకు భారత్ దీటుగా బదులిచ్చింది. తాజాగా యూకే ప్రధాని కూడా ట్రంప్ వ్యాఖ్యలను పరోక్షంగా ఉద్దేశిస్తూ కౌంటర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. భారత్–యూకే మధ్య ఖరారైన వాణిజ్య ఒప్పందం గురించి కూడా కీర్ స్టార్మర్ ప్రస్తావించారు. ఇరు దేశాల సంబంధాల్లో ఆ డీల్ ఓ చారిత్రక మైలురాయి అని అభివర్ణించారు. అంతేగాక, నాణ్యమైన ఉన్నత విద్యకు ఈ రోజుల్లో డిమాండ్ పెరుగుతోందని, అందుకే భారత్‌లో మరిన్ని బ్రిటిష్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సాంకేతికత, సృజనాత్మకత, కృత్రిమమేధలో భారత్, యూకేల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల పక్రియ

## అన్ని పరిస్థితులను ఎదుర్కొంటూ వెళుతున్నాం

## నామినేషన్లకు పూర్తి సమయం కేటాయించాలి

## న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీభవన్‌లో కమిటీ

## పిసిసి చీఫ్ తదితరులతో సిఎం రేవంత్

**హైదరాబాద్,**

స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకు వెళ్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీ నేతలతో నిర్వహించిన భేటీలో ఆయన మాట్లాడారు. ఇన్‌ఛార్జి మంత్రులు.. ముఖ్య నేతలతో చర్చించి అభ్యర్థులను ఖరారు చేయాలి. నామినేషన్ల పక్రియకు పూర్తిస్థాయిలో సమయం కేటాయించాలి. నామినేషన్ల దరఖాస్తు నమూనా పత్రం క్షేత్రస్థాయికి పంపాలి. రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ఖరారు చేయాలి. వారికి బీ ఫారం ఇవ్వాలి.. నో డ్యూ పత్రాలు ఇప్పించాలి. న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీ భవన్‌లో సమన్వయ కమిటీ ఉండాలి. టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి. ఎన్నికల పక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా చూడాలి. ఎంపీపీలు, జడ్పీ ఛైర్మన్ పదవుల ఎంపికను పీసీసీ నిర్ణయిస్తుంది. పీసీసీ నిర్ణయించే వరకు రాజకీయ ప్రకటనలు చేయవద్దు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసుపై పీసీసీ చీఫ్ పర్యవేక్షించాలి. ఉన్నత న్యాయస్థానం తీర్పు తర్వాత తదుపరి కార్యాచరణపై రాత్రి మరో భేటీ నిర్వహిస్తాం. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఎన్నికల పక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ నేతలతో పీసీసీ ఛీఫ్ మహేష్ గౌడ్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. స్థానిక ఎన్నికలు, నామినేషన్ పక్రియపై పార్టీ నేతలకు దిశానిర్దేశర చేసిన పీసీసీ ఛీఫ్. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని నేతలను ఉద్దేశించి మాట్లాడారు. నేటి నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి విడత నామినేషన్ల పక్రియ ప్రారంభమైందన్నారు. వివిధ జిల్లాలకు సంబంధించిన ఇంచార్జి మంత్రులు ముఖ్య నాయకులతో సమావేశమై రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ౖ÷నైల్ చేయాలని సూచించారు.



పూర్తిస్థాయిలో సమయం కేటాయించి నామినేషన్ల పక్రియకు సమయం కేటాయించాలన్నారు. పీసీసీ లీగల్ టీమ్ నుంచి నామినేషన్ అప్లికేషన్‌కు సంబంధించి మోడల్ ఫార్మాట్ క్షేత్రస్థాయికి పంపించాలని సూచించారు. గాంధీ భవన్‌లో లీగల్ అంశాలను నివృత్తి చేసేందుకు కో– ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంచాలని నేతలకు తెలిపారు. ఎన్నికల పక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపీపీలు, జెడ్పీ ఛైర్మన్ పదవుల ఎంపికపై పీసీసీ చర్చించి నిర్ణయం తీసుకుంటుందని.. అప్పటివరకు వాటిపై రాజకీయంగా ఎలాంటి ప్రకటనలు చేయొద్దని సీఎం ఆదేశించారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో జరిగే వాదనలు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని సూచించారు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ కేసుపై పీసీసీ అధ్యక్షుడు పర్యవేక్షణ చేయాలని సీఎం తెలిపారు. కోర్ట్ తీర్పు తరవాత తదుపరి కార్యాచరణ కోసం రాత్రికి మరో సమావేశం ఉంటుందన్నారు. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక


సంపాదకీయం...

# పాక్ నయవంచక విధానాలు !

ఆపరేషన్ సిందూర్ ద్వారా చావుదెబ్బతిన్న పాకిస్థాన్...కాల్పుల విరమణ ఒప్పందాన్ని తెరపైకి తెచ్చి, మరింత నష్టం జరక్కుండా చూసుకుంది. లేకుంటే భారత్ చేతిలో చావుదెబ్బ తినివుండేది. కానీ ఇప్పుడా విషయం మరచిపోయింది. మళ్లీ యుద్ధ ప్రేలాపనలు పేలుతోంది. ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దెబ్బను రుచి చూసినా.. పాకిస్థాన్ ప్రగల్భాలు మాత్రం ఆపట్లేదు. తాజాగా ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాటలే ఇందుకు నిదర్శనం. భారత్‌తో మళ్లీ యుద్ధం జరిగే అవకాశాలను తోసిపుచ్చలేమన్నారు. అయితే, ఈసారి యుద్ధం వస్తే తాము అనుకూల ఫలితాలు సాధిస్తామంటూ బీరాలు పలికారు. నేను ఉద్రిక్తతలను కోరుకోవట్లేదు. కానీ, ముప్పు పొంచి ఉన్నమాట వాస్తవం. భారత్‌తో యుద్ధం అవకాశాలను కొట్టిపారేయ లేం. కానీ, ఈసారి యుద్ధం జరిగితే.. గతంలో కన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తాం అంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్‌కు ఇటీవల భారత్ ఆర్మీ చీఫ్ గట్టి వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దానికి బదులిస్తూనే ఖవాజా ఈ విధంగా కవ్వింపులకు పాల్పడ్డారు.

ఇటీవల భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడుతూ.. భారత్ పూర్తి సన్నద్ధంగా ఉంది. ఆపరేషన్ సిందూర్ 1.0లో మాదిరిగా ఈసారి సహనం ప్రదర్శించబోం. పాక్ ప్రపంచపటంలో ఉండాలనుకుంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే. లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచిపెట్టాల్సి వస్తుంది జాగ్రత్త అని జనరల్ ద్వివేది గట్టిగా హెచ్చరించారు. అయితే వీటిని ఓ హెచ్చరికగా తీసుకుని జాగ్రత్తగా ఉండాల్సిన పాక్ నేతలు తరచూ మాటలు పేలుతూనే ఉన్నారు. ఇదంతా కేవలం అమెరికా అండచూసుకునే అని వేరుగా చెప్పనక్కరలేదు. అమెరికా కూడా గతాన్ని మరచి పాక్‌కు పాలుపోసి పెంచుతోంది. ఎందుకంటే ద్రోహం, వంచనకు మారుపేరు పాకిస్తాన్. ఇన్నాళ్లు కష్టకాలంలో ఆర్థికంగా, సైనికంగా రక్షిస్తూ వస్తున్న డ్రాగన్ కంట్రీ చైనాకు పాకిస్తాన్ నమ్మకద్రోహం చేస్తోంది. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌లు అమెరికా పంచన చేరి, చైనా ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారు. రెండుదేశాల మధ్య పాకిస్తాన్ డేంజరస్ గేమ్ ఆడుతోంది. ఇటీవల, పాకిస్తాన్ ట్రంప్‌తో చెట్టాపట్టాలు వేసుకుని తిరుగు తోంది. ముఖ్యంగా, ఇరు దేశాల మధ్య ఖనిజ ఒప్పందం కుదిరింది. దీంతో బలూచిస్తాన్ ప్రాంతంలోని రేర్ ఎర్త్ మినరల్స్,రాగి వంటి లోహాలను అమెరికా కొల్లగొట్టడానికి చూస్తోంది. దీనికి పాకిస్తాన్ ప్రభుత్వం ప్రత్యక్షంగా సహకరిస్తోంది. నిజానికి ఇంతకాలం చైనాతో చెట్టాపట్టాలేసుకుని తిరిగింది. ఆపరేషన్ సిందూర్ లో కూడా చైనా సాయం తీసుకుంది. అమెరికా దగ్గరకు పిలిచి ముద్దు చేయడంతో ఇప్పుడు చైనాకు చెక్ పెట్టి అమెరికా పంచన చేరింది. అమెరికా, పాకిస్తాన్ స్నేహం భారత్‌కు ఇబ్బందులు తెచ్చిపెట్టే అవకాశం ఉంది. ఇప్పటికే అమెరికా మద్దతుతో పాక్ బలుపు మాటలు మాట్లాడుతోంది. ఇక పస్నీ ద్వారా భారత వ్యూహాత్మక ఓడరేవు చాబహార్‌ని కౌంటర్ చేయవచ్చు. అమెరికా స్నేహం పాకిస్తాన్‌కు మిలిటరీ, ఇంటెలిజెన్స్ వంటి వ్యూహాత్మక సహకారాన్ని అందించవచ్చు. ఈ చర్యల ద్వారా పాకిస్తానన రక్షణ ఒప్పందాలను మెరుగు పరుచుకోవచ్చు. పాకిస్తాన్ భౌగోళిక రాజకీయ విశ్వాసాన్ని పెంచుతుంది. భారత్‌తో పోలిస్తే తన స్థానాన్ని బలోపేతం చేస్తుంది. ఈ చర్యలు ఇరాన్‌కు





కూడా ప్రమాదకరమే. ఇరాన్ షిప్పింగ్ లైన్లపై అమెరికా నిఘా పెరుగుతుంది. అమెరికా, పాక్ బందంపై భారత్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ట్రంప్ ఇప్పుడు భారత్‌ను ఇబ్బంది పెట్టే ఏ చర్యను కూడా వదలడం లేదు. నిజానికి పాకిస్తాన్ ద్వారా అరేబియా సముద్రానికి మార్గాన్ని ఏర్పాటు చేసుకోవాలని 60 బిలియన్ డాలర్లతో చైనా చైనా-పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్‌ను ప్రారంభించింది. బలూచిస్తాన్‌లో గ్వాదర్ పోర్టును నిర్మించింది. అయితే, ఇప్పుడు ఈ గ్వాదర్ పోర్టుకు కేవలం 70 మైళ్ల దూరంలో అమెరికాతో కలిసి పస్నీ ఓడరేవును నిర్మించేందుకు పాకిస్తాన్ సిద్ధమైంది. ఇది భారత్ ఇరాన్‌లో నిర్మిస్తున్న చాబహార్ పోర్టుకు కేవలం 178 మైళ్ల దూరంలోనే ఉంది. చైనా, భారత్, ఇరాన్, ఇరాన్, సౌదీ అరేబియా వంటి దేశాలకు కీలమైన ఈ వ్యూహాత్మక స్థానాన్ని పాకిస్తాన్ అమెరికాకు స్థానం కల్పిస్తోంది. ఈ ఓడరేవు అరేబియా, హిందూ మహాసముద్రంలోని సముద్ర భద్రతకు కూడా చిక్కులు కల్పిస్తుంది. ఈ పస్నీ ఓడరేవు ద్వారా బలూచిస్తాన్‌లోని ఖనిజ సంపదను అమెరికాకు తరలించవచ్చని పాకిస్తాన్ భావిస్తోంది. అయితే, ఇప్పటి వరకు దీనిపై రెండు దేశాలు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. ఒక వేళ కార్యరూపం దాల్చితే, చైనాతో పాటు భారత్ ప్రయోజనాలకు కూడా తీవ్ర భంగం కలిగించవచ్చు. దీని నిర్మాణానికి 1.2 బిలియన్ డాలర్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ ఓడరేవు బ్యాటరీ టెక్నాలజీ, క్షిపణుల తయారీ, అధునాతన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల్లో ఉపయోగించే రాగి, యాంటిమోనీ, నియోడైమియం వంటి ఖనిజాల ఎగుమతులకు గేట్‌వేగా మారుతుంది. సెప్టెంబర్ 8న పాకిస్తాన్ మిలిటరీ ఇంజనీరింగ్ కార్ప్స్‌తో 500 మిలియన్ల అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి. పాకిస్తాన్ ఈ ఖనిజాల షిప్‌మెంట్‌ను మిస్సోరీకి చెందిన జా స్ట్రాటజిక్ మెటల్స్‌కి ఎగుమతి చేసింది. అమెరికాను మచ్చిక చేసుకుని భారత్‌పై పగతీర్చుకోవడానికి పాక్ వెనకాడకపోవచ్చు. ఆ దేశ రక్షణమంత్రి, ఆర్మీ చీఫ్‌లు అడపాదడపా చేస్తున్న వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవాల్సిందే.

## అందుబాటులోకి టిటిడి క్యాలెండర్లు, డైరీలు

**తిరుమల**

తిరుమల శ్రీవారి భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం 2026 సంవత్సరం క్యాలెండర్లు, డైరీలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎంపిక చేసిన ప్రాంతాల్లో, తితిదే వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తితిదే తెలిపింది. తిరుమల, తిరుపతిలోని దేవస్థానం పరిపాలనా భవనాల ఎదురుగా ఉన్న సేల్స్ కౌంటర్, శ్రీ గోవిందరాజ స్వామి ఆలయం సమీపంలోని ధ్యాన మందిరం, తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం ప్రాంతాలు, తిరుచానూరు లో ఉన్న తితిదే పబ్లికేషన్ స్టాల్స్‌లలో అందుబాటులో ఉన్నాయని పేర్కొంది. విజయవాడ, విశాఖపట్నం, చెన్నై, హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్, జూబ్లీహిల్స్ శ్రీవారి ఆలయాల్లో, బెంగళూరు, దిల్లీ, ముంబయి, వేలూరు, రాజమండ్రి, కర్నూలు, కాకినాడ, నెల్లూరులోని తితిదే కల్యాణ మండపాల్లో 2026 సంవత్సరం క్యాలెండర్లు, డైరీలను భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తితిదే వెల్లడించింది. దేవస్థానం వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వారికి తపాలా శాఖ ద్వారా డైరీలు, క్యాలెండర్లను పొందే సౌలభ్యం గతంలో మాదిరిగానే కొనసాగుతుందని తితిదే పేర్కొంది.

## ఫీజు రియంబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం హామీ

**హైదరాబాద్,**

ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య ప్రభుత్వం ఇచ్చిన హామీతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసుకుంది. ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని సమాఖ్య ప్రతినిధులు కలసి తమ సమస్యలను వివరించారు. అనంతరం వారు సమావేశమై నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వం దీపావళి లోపల రూ.300 కోట్ల బకాయిలను విడుదల చేస్తామని హామీ ఇచ్చింది. దీంతో అక్టోబర్ 13వ తేదీ నుంచి ప్రారంభం కావాల్సిన సమ్మెను, కళాశాలల బంద్ కార్యక్రమాన్ని అక్టోబర్ 23వ తేదీ వరకు (దీపావళి మరుసటి రోజు వరకు) వాయిదా వేయాలని నిర్ణయించారు. అయితే, దీపావళి నాటికి బకాయిలు విడుదల కాకపోతే.. అక్టోబర్ 23న మళ్లీ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటా మని సమాఖ్య స్పష్టం చేసింది. ఇక, దసరా ముందు విడుదల చేసిన రూ.200 కోట్ల బకాయిల్లో సుమారు 70 మైనారిటీ, జనరల్ కళాశాలలకు ఒక్క రూపాయి కూడా అందలేదని సమాఖ్య పేర్కొంది. ప్రభుత్వం వెంటనే నిధుల విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

## కల్తీ మద్యంపై వైకాపా దుష్ప్రచారం

### గట్టిగా తిప్పికొట్టాలని మంత్రులకు బాబు ఆదేశం

**అమరావతి,**

ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం వ్యవహారం కలకలం రేపింది.. అయితే, రాష్ట్రంలో నకిలీ మద్యానికి సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు.. పలువురు మంత్రులు, ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించిన సీఎం చంద్రబాబు.. రాష్ట్రం అంతా కల్తీ మద్యం అంటూ ప్రజలను భయపెడుతున్నారు.. ఈ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.. అయితే, రాష్ట్రంలో మద్యం మరణాలపై విచారణ చేయాలని ఆదేశించారు.. ఇక, రాజకీయ కుట్రలతో కల్తీ మద్యం అంటూ.. మద్యం మరణాలు అంటూ తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. కాగా, రాష్ట్రంలో కల్తీ మద్యం వ్యవహారం కలకలం రేపగా.. కల్తీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న టీడీపీ నేతలకు భారీ షాక్ తగిలింది.. జయచంద్రా రెడ్డి, సురేశ్ నాయుడులను టీడీపీ నుంచి సస్పెండ్ చేసిన విషయం విదితమే.. ఇక, అన్నమయ్య జిల్లా మొలకల చెరువు నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులపై కఠిన చర్యలకు గతంలోనే సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. నిస్పక్షపాతంగా దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని.. రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని ఉపేక్షించే ప్రసక్తే లేదని సీఎం తేల్చి చెప్పారు. ప్రజల ప్రాణాలకు హాని చేసే నకిలీ మద్యం విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు..

## 16న ప్రధాని మోడీ శ్రీశైలం పర్యటన

### మంత్రులు,అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష

### ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని ఆదేశం

**అమరావతి,**

ప్రధాని నరేంద్ర మోదీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని మంత్రులకు సిఎం చంద్రబాబు సూచించారు. విశాఖను మించిన స్థాయిలో కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆయన పర్యటనను విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ నెల 16న ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. మంత్రులు నారా లోకేశ్, బీసీ జనార్దన్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా పాల్గొన్నారు. కర్నూలు పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి దర్శనం చేసుకోనున్నారు. అనంతరం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరులో నిర్వహించే బహిరంగ సభకు హాజరవుతారు. జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రధాని పాల్గొననున్న ఈ సభను విజయవంతం చేయాలని సీఎం దిశానిర్దేశర చేశారు. ప్రధాని పర్యటన సందర్భంగా వాతావరణ పరిస్థితులను చూసుకుని.. అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రధాని సభకు వచ్చే సభికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని.. ఆహారం, తాగునీటి సౌకర్యం కల్పించాలని స్పష్టం చేశారు. సభకు వచ్చే అప్రోచ్ రోడ్లను పూర్తి చేయాలని.. పార్కింగ్ వద్ద ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు.

## మయన్మార్‌లో తీవ్ర విషాదం

### బౌద్ధ ఉత్సవంపై బాంబులతో దాడి

### 24 మంది మృత్యువాత..47మందికి తీవ్ర గాయాలు

**న్యూఢిల్లీ,**

మయన్మార్‌లో విషాదం చోటుచేసుకుంది. బౌద్ధ ఉత్సవంపై పారాగ్లైడర్ బాంబు దాడి జరిగింది. ఈ ఘటనలో 24 మంది మృతి ప్రాణాలు కోల్పోయారు. 47 మంది గాయపడ్డారు. గుమిగూడిన జనంపై రెండు బాంబులు వేయడంతో 24 మంది చనిపోయారని జుంటా వ్యతిరేక పీపుల్స్ డిఫెన్స్ ఫోర్స్‌కు చెందిన స్థానిక అధికారి తెలిపారు. 47 మంది గాయపడ్డారని చెప్పారు. బౌద్ధ మూలాలతో కూడిన జాతీయ సెలవుదినం అయిన థాడింగ్యుట్ పండుగ కోసం సోమవారం సాయంత్రం చాంగ్ యు టౌన్‌షిప్‌లో సుమారు 100 మంది గుమిగూడి ఉండగా ఈ దాడి జరిగింది. థాడింగ్యుట్ పండుగను లైట్ల పండుగ అని కూడా పిలుస్తారు. మయన్మార్ అంతటా కొవ్వొత్తులు, లాంతర్లు. సామూహిక సమావేశాలు నిర్వహిస్తారు. ఈ సమావేశం సైనిక నిర్బంధం, రాబోయే ఎన్నికలను నిరసిస్తూ.. అలాగే ఆంగ్ సాన్ సూకీతో సహా రాజకీయ ఖైదీల విడుదల కోసం కొవ్వొత్తుల ప్రదర్శన జరిగింది. 2021 తిరుగుబాటులో సైన్యం అధికారాన్ని చేజిక్కించుకున్నప్పటి నుంచి మయన్మార్ అంతర్యుద్ధంలో కొట్టుమిట్లాడుతోంది. అప్పటి నుంచి 5,000 మందికి పైగా పౌరులు మరణించారని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. అంతర్జాతీయ ఆంక్షల కారణంగా విమానాలు, జెట్ ఇంధన కొరత మధ్య తరచుగా ఆకాశం నుంచి మోర్టార్ తూటాలను జారవిడిచే పారామోటర్ దాడులను సైన్యం ఎక్కువగా ఉపయోగిస్తోంది. ఈ సంవత్సరం ప్రారంభంలో కూడా చాంగ్ యు టౌన్‌షిప్‌లో కూడా ఇలాంటి దాడులు జరిగినట్లుగా అమ్నెస్టీ ఇంటర్నేషనల్ నివేదించింది. ఇక సైన్యం తిరుగుబాటు తర్వాత మొదటిసారిగా డిసెంబర్‌లో సాధారణ ఎన్నికలు జరగనున్నాయి.

## ముంబైలో మరో అంతర్జాతీయ విమానాశ్రయం

### అత్యాధునిక ఎయిర్‌పోర్టుకు ప్రధాని ప్రారంభం

### రూ.19,650 కోట్లతో అదానీ ఎయిర్‌పోర్ట్స్, సిడ్కో నిర్మాణం

**ముంబై,**

అత్యాధునిక నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం ఫేజ్-1 అందుబాటులోకి వచ్చింది. దీనిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడిక్కడ ప్రారంభించారు. అదానీ ఎయిర్‌పోర్ట్స్, సిడ్కో మధ్య పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో రూ.19,650 కోట్లతో దీనిని నిర్మించారు. దీని వార్షిక ప్రయాణికుల సామర్థ్యం 9 కోట్లు. హెవీ కార్గో హ్యాండ్లింగ్ కెపాసిటీ 3.25 మిలియన్ మెట్రిక్ టన్నులు ఉండనుంది. ముంబై మెట్రో పాలిటన్ ప్రాంతంలో ఇది రెండో అంతర్జాతీయ విమానాశ్రయం. ఛత్రపతి శివాజీ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్ట్‌లో రద్దీని దృష్టిలో పెట్టుకుని బహుళ విమానాశ్రయ వ్యవస్థ ద్వారా గ్లోబల్ సిటీస్‌లో ముంబై ప్రతిష్టను మరింత పెంచే లక్ష్యంతో ఈ ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించారు. కాగా, ముంబై మెట్రో లైన్-3కి చెందిన ఫేజ్ 2బిను కూడా ప్రధానమంత్రి ప్రారంభించారు. అచార్య అత్రే చౌక్ (ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మనల్ దగ్గర) నుంచి కఫే పెరేడ్ వరకూ ప్రయాణం సాగించే ఈ నిర్మాణానికి రూ.12,200 కోట్లు ఖర్చు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సందర్భంగా ముంబై వన్ యాప్‌ను కూడా ప్రారంభించారు. తద్వారా ప్రయాణికుల పలు ప్రయోజనాలు పొందవచ్చు. నైపుణ్యం, ఉపాధి, వ్యవస్థాపకత, ఆవిష్కరణ శాఖ ఆధ్వర్యంలో మహారాష్ట్రలో షార్ట్-టర్మ్-ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాంను కూడా ప్రధాని ప్రారంభించారు. దేశంలో అత్యంత రద్దీగా ఉండే ముంబయి ఎయిర్‌పోర్టు పై భారాన్ని తగ్గించేందుకు గాను ఈ అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చింది. సరికొత్త ఆకారంతోపాటు లగ్జరీ సదుపాయాలతో భవిష్యత్తు తరాలకు అనుగుణంగా దీన్ని రూపొందించారు. ముంబయితోపాటు పుణె, కొంకణ్ ప్రాంతాలకు వాణిజ్య, పర్యాటకానికి మరింత ఊతం ఇస్తుందని అశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముంబయి దక్షిణానికి 37 కి.మీ దూరంలో ఉన్న ఉల్వేలో ఈ విమానాశ్రయం నిర్మించారు. పబ్లిక్-ప్రైవేటు భాగస్వామ్యంలో ఈ ప్రాజెక్టును చేపట్టారు. రూ.19,650 కోట్లతో ప్రాజెక్టు తొలిదశ పూర్తి చేశారు. ప్రస్తుతం ఒక టెర్మినల్ అందుబాటులోకి రాగా... ప్రాజెక్టు పూర్తయ్యే నాటికి నాలుగు టెర్మినళ్లు ఉండనున్నాయి. 1160 హెక్టార్లలో ఈ విమానాశ్రయం విస్తరించి ఉంది. రన్‌వే పొడవు 3700 మీటర్లు. ఇలాంటివి రెండు రన్‌వేలు ఉన్నాయి. లోటస్ ఆకారంలో ఉన్న ఈ విమానాశ్రయం.. భవిష్యత్తు తరాల ఆలోచనలకు అనుగుణంగా ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ డిజైన్‌కు బ్రిటిష్ అర్కిటెక్చరల్ సంస్థ జహా హదీద్ రూపకల్పన చేసింది. ప్రారంభంలో ఏటా 2 కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించనుండగా.. ప్రాజెక్టు మొత్తం పూర్తయితే ఏడాదికి 9 కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించే సామర్థ్యం ఉంటుందని అంచనా. ప్రస్తుత వార్షిక కార్గో సామర్థ్యం 0.5 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండగా.. రానున్న రోజుల్లో 3.25 మిలియన్ మెట్రిక్ టన్నులు కార్గో సేవలు అందించేలా నిర్మిస్తున్నారు. ప్రముఖుల కోసం లాంజ్‌లు, చిన్నారుల కోసం ప్రత్యేక జోన్లు, డిజిటల్ తెరలు, ప్రయాణికుల స్వల్పకాలిక విడిది కోసం ఎయిర్‌పోర్టులోపల ఓ హోటల్ తదితర సదుపాయాలు ఉన్నాయి. ప్రారంభ కార్యక్రమంలో సిఎం ఫడ్నవీస్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పేలుడు ఘటనపై మంత్రి లోకేశ్ దిగ్భ్రాంతి

**అమరావతి,**

కోనసీమ జిల్లాలో బాణసంచా తయారీ పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాదంపై మంత్రి లోకేష్ స్పందించారు. రాయవరంలోని ఓ బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనలో ఆరుగురు వ్యక్తులు దుర్మరణం పాలవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. మంటల్లో చిక్కుకుని కార్మికులు సజీవ దహనం కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై ప్రభుత్వం ఇప్పటికే ఆరా తీసిందని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కోనసీమ జిల్లాలో బాణసంచా పేలుడు ఘటనపై మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఘటనలో పలువురు చనిపోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక అధికారులతో మాట్లాడి బాధితులకు అందిస్తున్న సహాయ చర్యలను అడిగి తెలుసుకున్నారు మంత్రి. ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. బాణసంచా తయారీ సమయంలో భద్రతా నిబంధనల అమలుపై దృష్టి పెట్టాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించారు.

## వరుస లాభాలకు బ్రేక్

### నష్టాల్లో ముగిసిన దేశీయ మార్కెట్లు

**న్యూఢిల్లీ,**

: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొని చివరికి నష్టాలతో ముగిసాయి. దీంతో సూచీల నాలుగు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. క్యూ2 ఫలితాల సీజన్ త్వరలో ప్రారంభం కానుండడం, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటించారు. ఐటీ, కన్స్యూమర్ డ్యూరబుల్ షేర్లు మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు నష్టాలు చవిచూశాయి. సెన్సెక్స్ ఉదయం 81,899.51 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే మళ్లీ లాభాల్లోకి వచ్చింది. ఈ క్రమంలోనే 82,257.74 వద్ద గరిష్ఠాన్ని తాకింది. కాసేపటికే మళ్లీ నష్టాల్లోకి జారుకుంది. ఇలా రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీ.. చివరికి 153.09 పాయింట్ల నష్టంతో 81,773.66 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 62.15 పాయింట్ల నష్టంతో 25,046.15 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.80గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బీఈఎల్, అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టైటాన్, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66.16 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4043.76 డాలర్ల వద్ద ట్రేడయ్యింది.

## రూ.1.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం

**అమరావతి,**

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన 11వ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో రూ.1.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఐటీ, ఇంధనం, టూరిజం, ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో 30కిపైగా ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా 67 వేల ఉద్యోగాలు వస్తాయని అంచనా. ఎప్పుడూ లేని విధంగా అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. రూ.87,520 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్‌కు ఆమోదించింది. రైడెన్ ఇన్‌ఫోటెక్ డేటా సెంటర్ ఏర్పాటును అతి పెద్ద ఘనతగా ఎస్ఐపీబీ భావిస్తోంది. మూడు 3 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఎస్ఐపీబీ సమావేశంలో ప్రాజెక్టుల వారీగా లోతైన చర్చ జరిగింది. భారీ ప్రాజెక్టులకు ప్రత్యేక అధికారుల నియామకానికి ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కంపెనీలు త్వరగా గ్రౌండ్ అయ్యేలా ప్రత్యేక అధికారులు బాధ్యత తీసుకోనున్నారు. ఐటీ, ఇంధనం, టూరిజం, ఎరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో 30కిపైగా ప్రాజెక్టులకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. వీటి ద్వారా 67 వేల ఉద్యోగాలు వస్తాయని అంచనా. దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడికి 11వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. రూ.87,520 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రైడెన్ ఇన్ఫో టెక్ డేటా సెంటర్‌కు కు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. గతంలో ఎప్పుడూ ఈ స్థాయిలో ఎఫ్‌డీఐ రాలేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అతిపెద్ద ఫారిన్ ఇన్వెస్టిమెంట్ సాధించడంపై ఐటీ మంత్రి నారా లోకేష్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు అభినందనలు తెలియజేశారు. 15 నెలల కాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇప్పటి వరకు జరిగిన 11 ఎస్ఐపీబీల ద్వారా రూ. 7.07 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. దీని ద్వారా 6.20 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది.

అక్షరకిరణం
తెలుగు దినపత్రిక

స్పోర్ట్స్



# 2027 వరల్డ్ కప్ ఆడటమే నా లక్ష్యం

## హిట్ మ్యాన్ రోహిత్ శర్మ కీలక వ్యాఖ్యలు

ఆస్ట్రేలియా వన్డే సీరీస్ కు ఫిట్ నెస్ నిరూపించుకున్నాడు రోహిత్ శర్మ. కఠినమైన టెస్ట్ ను పాస్ అయ్యాడు. దానికి ముందు కూడా సీనియర్ క్రికెటర్లు ఇద్దరూ భారత జట్టులో ఉంటారా లేదా అనుమానాలు చెలరేగాయి. అయితే ఏ సందర్భంలోనూ రోహిత్ శర్మ స్పందించాలేదు. ఆస్ట్రేలియా టూర్ కు వన్డే జట్టును ప్రకటించిన తర్వాత కూడా హిట్ మ్యాన్ ఏమీ మాట్లాడలేదు. కానీ నిన్న జరిగిన సియట్ అవార్డు ల ఫంక్షన్ లో రోహిత్ శర్మ మొట్టమొదటి సారిగా ఈ విషయంపై స్పందించాడు. తనకు అన్నింటి కంటే క్రికెట్ ఆడడం ముఖ్యమని చెప్పాడు. వచ్చే




వన్డే వరల్డ్ కప్ వరకు జట్టులో కొనసాగడమే లక్ష్యమని మరోసారి గట్టిగా తెలిపాడు. సీనియర్ క్రికెటర్ గా జట్టుతో కలిపి మంచి ఫలితాలను అందించడంపైనే దబుష్టి పెడతానని అన్నాడు. ఆస్ట్రేలియా జట్టుతో ఢీకొనడాన్ని తానెప్పుడూ ఆస్వాదిస్తానని రోహిత్ చెప్పుకొచ్చాడు. ఆ జట్టుతో క్రికెట్ ఆడడం సవాల్ తో కూడుకున్నది..అక్కడ ప్రజలు కూడా ఆటను ఇష్టపడతారు. టీమ్ ఇండియా, ఆస్ట్రేలియాల మ్యాచ్ జరుగుతుందంటే...అది వేరే లెవల్ ఉంటుంది ఎప్పుడూ. కాబట్టి



తమ జట్టు ఏం చేయాలో, తాను ఎలా ఆడాలో ప్రణాళికలు వేసుకుంటున్నానని రోహిత్ చెప్పాడు. కెప్టెన్సీ అనేది తనకు అంత ఇంపార్టెంట్ కాదని ఇండైరెక్ట్ గా తెలిపాడు. టెస్ట్, టీ20 లకు గుడ్ బై చెప్పినా వన్డేల్లో కొనసాగి..తదుపరి వరల్డ్ కప్ ను కొట్టడమే లక్ష్యమని మరోసారి చాలా బలంగా తెలిపాడు హిట్ మ్యాన్.మరోవైపు రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తొలగించడంపై బీసీసీఐ కూడా క్లారిటీ ఇచ్చింది. అన్ని ఫార్మాట్లలోనూ ఒకడే కెప్టెన్ ఉండాలన్న ఉద్దేశంతోనే శు భ్ మన్ గిల్ ను కెప్టెన్ గా ఉంచామని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ అన్నారు. దాంతో పాటూ 2027 వరల్డ్ కప్ ను దృష్టిలో ఉంచుకుని కూడా తాము గిల్ కు అవకాశం ఇచ్చామని చెప్పారు. ఇప్పటి నుంచి అతను కెప్టెన్సీ చేస్తే అప్పటికీ అనుభవం వస్తుందని తెలిపారు. వరల్డ్ కప్ ఆడడానికి రెండు ఏళ్ళు ఉన్నట్టు కనిపిస్తున్నా మధ్యలో భారత జట్టు వన్డేలు ఆడేది ఎక్కువగా లేదని అగార్కర్ స్పష్టం చేశారు. మూడు ఫార్మాట్లకు ముగ్గురు వేర్వేరు కెప్టెన్లను కలిగి ఉంటే చాలా కష్టం. సెలెక్టర్ల పరంగానే కాదు.. కోచ్‌కి కూడా ఇదికష్టమేనని వివరించారు. ముగ్గురు వేర్వేరు వ్యక్తులతో ప్రణాళికలు వేయడం ఎప్పుడూ సులభం కాదని అజిత్ అగార్కర్ తెలిపారు.




# నా దేశం కోసం ఆడటం నాకు చాలా గర్వంగా ఉంది

## నేను జట్టు కోసం ఏ స్థానంలోనైనా బ్యాటింగ్ చేస్తా

## టీమిండియా క్రికెటర్ సంజు శాంసన్ వెల్లడి

భారత స్టార్ వికెట్ కీపర్–బ్యాట్స్ మాన్ సంజు సామ్సన్ టీ20 ఫార్మాట్‌లో ఓపెనింగ్ బ్యాట్స్ మాన్ గా అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. మరీ ముఖ్యంగా ఐపీఎల్ వంటి మ్యాచ్‌లలో అతడి పేరు మారుమోగిపోయింది. అతడు టీ20 ఫార్మాట్‌లో నిలకడైన ఓపెనర్‌గా ఆడుతూ పరుగులు సాధించాడు. అయినప్పటికీ ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అతని బ్యాటింగ్ ఆర్డర్‌ను ఛేంజ్ చేశారు. దీంతో ఇటీవల జరిగిన ఆసియా కప్ 2025




లో సామ్సన్ 5వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగాడు. ఇప్పుడు సంజు తన బ్యాటింగ్ ఆర్డర్ గురించి ఆశ్చర్యకరమైన ప్రకటన చేశాడు. అతడి ప్రకటన అందరినీ షాక్ కు గురిచేసింది. భారత్ త్వరలో ఆస్ట్రేలియాతో వండే, టీ20 సిరీస్‌లు ఆడబోతుంది. ఇందులో భాగంగా ఓపెనర్ శు భ్‌మాన్ గిల్ టీ20 జట్టులోకి తిరిగి రావడంతో.. సంజు సామ్సన్ బ్యాటింగ్ స్థానాన్ని మార్చారు. మరోవైపు అభిషేక్ శర్మ స్థానం ఇప్పటికే ఖాయంగా అనిపించింది. ఇక ఇటీవల ఆసియా కప్ 2025 సమయంలో సంజు 5వ స్థానంలో బ్యాటింగ్ చేశాడు. ఈ సందర్భంగా సంజు తాజాగా



సీట్ అవార్డుల కార్యక్రమంలో తన బ్యాటింగ్ ఆర్డర్ గురించి మాట్లాడాడు. సామ్సన్ ఇలా అన్నాడు.. "నా దేశం కోసం ఆడటం నాకు చాలా గర్వంగా ఉంది. వారు నన్ను 9వ స్థానంలో బ్యాటింగ్ చేయమని అడిగినా నేను జట్టు కోసం అలా చేస్తాను." అని చెప్పుకొచ్చాడు. దీంతో అతడి ప్రకటన అందరినీ షాక్‌కు గురి చేసింది. ఇంకా అతడు మాట్లాడుతూ.. రోహిత్ శర్మకు కృతజ్ఞతలు తెలిపాడు. సంజు సామ్సన్‌తో పాటు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, కొత్త వన్డే వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ కూడా అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్నారు. 2024 ప్రపంచ కప్ విజయం గురించి అడిగినప్పుడు సంజు మాట్లాడుతూ.. "విజయానికి ఫార్ములాను కనుగొనడానికి 16 సంవత్సరాలు పట్టింది. రోహిత్ భాయ్ కి ధన్యవాదాలు." అని తెలిపాడు. ఇదిలా ఉంటే ఆసియా కప్ 2025లో సంజు సామ్సన్ కీలకమైన ఇన్నింగ్స్ ఆడాడు. కష్ట సమయాల్లో మరీ ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్‌లో తిలక్ వర్మకు మంచి భాగస్వామ్యాన్ని ఇచ్చాడు. సంజు ఇప్పుడు ఆస్ట్రేలియాతో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఆడబోతున్నాడు. వెస్టిండీస్, బార్బడోస్ వేదికగా 2024 టీ20 వరల్డ్?కప్ ఫైనల్?లో సౌతాఫ్రికాపై భారత చిరస్మరణీయ విజయం సాధించి ఛాంపియన్?గా నిలిచిన ఆ సందర్భాన్ని టీమ్ఇండియా ప్రతీ అభిమాని గుర్తుపెట్టుకుంటాడు. ఆ టోర్నీలో రోహిత్ శర్మ సారథ్యంలో టీమ్ఇండియా ఒక్క ఓటమి లేకుండా ఛాంపియన్?గా నిలిచింది. ఈ క్రమంలో శాంసన్ అప్పటి కెప్టెన్ రోహిత్?పై ప్రశంసలు కురిపించాడు. అతడు జట్టును నడిపించిన విధానం అద్భుతంగా ఉందని కొనియాయాడు. అతడి గేమ్ అప్రోచింగ్, ప్లేయర్లపై ఉంచుకున్న నమ్మకమే జట్టును ఏకం చేశాయని అన్నాడు. "సక్సెస్ ఫార్ములా తెలుసుకోవడానికి 16 ఏళ్లు పట్టింది. ఈ క్రెడిట్ రోహిత్ భాయ్?దే. థాంక్స్ రోహిత్ భాయ్" అని వరల్డ్?కప్ విజయాన్ని ఉద్దేశించి హిట్?మ్యాన్?పై శాంసన్ ప్రశంసలు కురిపించాడు. దీంతో అక్కడున్న వాళ్ల చప్పట్లతో ఆడిటోరియం మార్మోగిపోయింది. 2007లో టీ20 వరల్డ్?కప్? విజేతగా నిలిచిన టీమ్ఇండియా ఆ తర్వాత పలుమార్లు సెమీ ఫైనల్, ఫైనల్ వరకు వచ్చినా టైటిల్ నెగ్గలేకపోయింది. గతేడాది రోహిత్ కెప్టెన్సీలో సమష్టిగా రాణించిన జట్టు విశ్వవిజేతగా నిలిచింది.టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించడం జీవితంలో వచ్చిన గొప్ప అవకాశం అని శాంసన్ అన్నాడు. భారత్ జెర్సీ ధరించిన ప్రతిసారీ గర్వంగా ఫీల్ అవుతానని చెప్పాడు. అలాగే అంతర్జాతీయ క్రికెట్?లో అరంగేట్రం చేసి పదేళ్లు అవుతున్నా, 40 మ్యాచ్?ల్లోనే ఆడానంటూ సరదాగా మాట్లాడాడు. "ఇంటర్నేషనల్ క్రికెట్?లో రీసెంట్?గా 10ఏళ్లు పూర్తి చేసుకున్నా. కానీ 40 మ్యాచ్?ల్లోనే ఆడాను కావొచ్చు. అయితే ఈ నెంబర్లు ముఖ్యం కాదు. కానీ సవాళ్లను అధిగమించి ఇప్పుడు ఈ స్థాయికి వచ్చినందుకు గర్వపడుతున్నా" అని శాంసన్ పేర్కొన్నాడు.



# జడేజా, సిరాజ్ అత్యుత్తమ ర్యాంకులు

## అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ టెస్టు ర్యాంకింగ్స్? రిలీజ్

టీమ్ఇండియా స్టార్ ఆల్?రౌండర్ రవీంద్ర జడేజా, పేసర్ మహ్మద్ సిరాజ్ క్రికెట్ రాంకింగ్స్? (%ఖఅనిఅఅస్త్రం%) లో కెరీర్? బెస్ట్ పొజిషన్ సాధించారు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా రిలీజ్ చేసిన టెస్టు ర్యాంకింగ్స్?లో జడేజా, సిరాజ్ అత్యుత్తమ ర్యాంకులు సంపాదించారు. జడేజా రీసెంట్?గా వెస్టిండీస్?పై తొలి ఇన్నింగ్స్?లో సెంచరీతో అదరగొట్టాడు. ఈ ఇన్నింగ్స్?లో జడ్డూ 104 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఫలితంగా తాజా ర్యాంకింగ్స్?లో ఆరు స్థానాలు ఎగబాకి కెరీర్?లో ఆల్?టైమ్ బెస్ట్ పొజిషన్?కు చేరుకున్నాడు. ప్రస్తుతం జడ్డూ 644 రేటింగ్స్?తో 25వ స్థానంలో కొనసాగుతున్నాడు. జడేజాకు టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్?లో ఇదే అత్యుత్తమ ర్యాంక్.మరోవైపు, కొంతకాలంగా టెస్టుల్లో నిలకడగా రాణిస్తున్న సిరాజ్ విండీస్?తో తొలి మ్యాచ్?లోనూ రెండు ఇన్నింగ్స్?ల్లో 7 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. దీంతో సిరాజ్ మూడు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. అతడు



ప్రస్తుతం 718 రేటింగ్స్?తో 12వ స్థానానికి చేరుకున్నాడు. కాగా, సిరీజ్ కెరీర్?లో ఇదే అత్యుత్తమ పొజిషన్ కావడం విశేషం. కాగా, బ్యాటింగ్ విభాగంలో ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్ టాప్?లో ఉన్నాడు. ఆ తర్వాత పొజిషన్?లో కూడా ఇంగ్లాండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ కొనసాగుతున్నాడు. టీమ్ఇండియా బ్యాటర్ యశస్వీ జైస్వాల్ తాజా ర్యాంకింగ్స్?లో రెండు స్థానాలు దిగజారాడు. ప్రస్తుతం అతడు 7వ (779 రేటింగ్స్) స్థానంలో ఉండగా, రిషభ్ పంత్ (761 రేటింగ్స్) ఎనిమిదో ప్లేస్?లో కొనసాగుతున్నాడు. టీమ్ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్?మన్




గిల్ ప్రస్తుతం 722 రేటింగ్స్?తో 13వ స్థానంలో ఉన్నాడు. ఇక బౌలింగ్ విభాగంలో టీమ్ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా టాప్?లోనే కొనసాగుతున్నాడు. అతడు 885 రేటింగ్స్?తో అగ్రస్థానంలో ఉండగా, కగిసో రబాడ 851 రేటింగ్స్?తో రెండో ప్లేస్?లో ఉన్నాడు. టీమ్ఇండియా నుంచి టాప్ 10 లో బుమ్రా తప్పా ఇంకో బౌలర్ లేడు. టాప్ 20లో బుమ్రా సహా సిరాజ్ (12), రవీంద్ర జడేజా (669 రేటింగ్స్) 17వ స్థానంలో ఉన్నాడు. ఆల్?రౌండర్ల విభాగంలో రవీంద్ర జడేజానే టాప్?లో కొనసాగుతున్నాడు. జడ్డూ 430 రేటింగ్స్?తో అగ్రస్థానంలో ఉన్నాడు. బంగ్లాదేశ్ ప్లేయర్ మెహెదీ హసన్ మిరాజ్ 305 రేటింగ్స్?తో రెండో ప్లేస్?లో ఉన్నాడు. స్పిన్నర్ వాషింగ్టర్ సుందర్ మాత్రం నాలుగు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. అతడు 205 రేటింగ్స్?తో ప్రస్తుతం 11వ స్థానంలో కొనసాగుతున్నాడు. సుందర్ తప్పా ఆల్?రౌండర్ల ర్యాంకింగ్స్?లో పెద్దగా మార్పులు లేవు.



# జాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారి నాయకత్వంలో రాష్ట్ర బంద్కు పిలుపునిస్తాం: వలస సుభాష్ చంద్రబోస్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి

**అక్షర కలం/ ప్రతినిధి:**

ఈరోజు హుస్నాబాద్ పట్టణంలో అంబేద్కర్ కూడలి వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్ర బోస్ విలేకరులతో మాట్లాడుతూ హైకోర్టు జరిగిన పరిణామాలపై స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంపై బీసీ నేత వలస సుభాష్ చంద్రబోస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని, బీసీల నోటికాడి ముద్దను లాగేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తొందరపాటు వల్లే తమకు అన్యాయం జరిగిందని విమర్శించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారి నాయకత్వంలో బీసీల సత్తా ఏంటో చూపిస్తామన్నారు. ఇవాళ సాయంత్రంలోగా ప్రభుత్వ స్పందన చూసి జాతీయ బీసీ సంక్షేమ సంఘం నుండి రేపటి నుంచి బంద్కు పిలుపునిస్తామని స్పష్టం చేశారు.కోర్టులను అడ్డంపెట్టుకుని బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని చూస్తే తగిన గుణపాఠం తప్పదు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు ఆయన వెంట జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బుల్లి శ్రీనివాస్ ముదిరాజ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు విడిశెట్టి రాజు బీసీ నాయకులుమల్యాల శ్రీనివాస్ మల్యాల ప్రవీణ్ కదారి శ్రీనివాసు మల్యాల పరుశరాములు కిరణ్ పూదరి శ్రీనివాస్ గౌడ్ బాణాల స్వామి బీసీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పదివేల మద్యం పట్టివేత

### బెల్ట్ షాపులపై ఎస్ఓటి పోలీసుల దాడులు



**వలిగొండ అక్టోబర్ 09 అక్షరకలం**

:మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో బెల్ట్ షాపులపై గురువారం ఎస్ఓటీ పోలీసులు దాడులు చేసి పదివేల రూపాయల విలువ గల (19 లీటర్ల) మద్యాన్ని స్వాదీనం చేసకున్నారు.ఎస్ఓటీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పంతంగి వెంకటేష్ కిరాణా షాప్ లో అక్రమంగా మద్యం నిల్వ చేసి విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు దాడి చేసి వివిధ రకాల బ్రాండ్లకు చెందిన సుమారు పది వేల రూపాయల మద్యాన్ని స్వాదీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం స్థానిక పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

## కోలిండియా పోటీల్లో సింగరేణి ఖ్యాతిని చాటాలి



**అక్షర కలం, మందమర్రి అక్టోబర్ 09:**

సింగరేణి క్రీడాకారులు కోలిండియా స్థాయి జరిగే పోటీల్లో అత్యధిక ప్రతిభ కనబరిచి, రాణించి, సింగరేణి ఖ్యాతిని చాటాలని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, క్రీడల గౌరవ కార్యదర్శి, సీనియర్ పిఓ ఎం కార్తీక్ లు తెలిపారు. ఏరియా వర్క్స్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 21 వార్షిక క్రీడల్లో భాగంగా పట్టణంలోని స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం నిర్వహించిన డిపార్ట్మెంటల్ వాలీబాల్ పోటీలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై, పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి సిఎండి ఎన్ బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు, కళాకారులు కోలిండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి, సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారన్నారు. సీనియర్ క్రీడాకారులు సంస్థలో పని చేస్తున్న యువ ఉద్యోగులను, క్రీడలకు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శారీరక దృఢత్వానికి సైతం తోడ్పడతాయని తెలిపారు. ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివకృష్ణ, జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో మహిళా వికాస సంఘం వార్షిక మహాసభ







**అక్షర కలం/ ప్రతినిధి:**

కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ పాల్గొన్నారు. బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి తెలిపారు. అనాధలు, వృద్ధులు, వితంతువులకు సంస్థ ద్వారా చేయూతను అందించడం జరుగుతుందన్నారు. కరోనా సమయంలో కూడా సేవా కార్యక్రమాలు కొనసాగించారన్నారు. బాలవికాస వ్యవస్థాపకురాలు బాలక్క సేవలను గుర్తించి కెనడా దేశంలో ఆ దేశ ప్రభుత్వం అత్యున్నత పురస్కారం అందించారని వెల్లడించారు. మహిళలు ఆర్థికంగా స్వాలంబన పొందడానికి బాలక్క ఎంతో కృషి చేస్తున్నారన్నారు. బాలవికాస సంస్థ ద్వారా ఏర్పాటైన మహిళా వికాస సంఘం వార్షిక మహాసభ జరుపుకోవడం అభినందనీయమన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించిన అధికారులు

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 09.**

జెడ్పిటిసి, ఎంపిటిసి సాధారణ ఎన్నికల పరిశీలకులు పీ. కాత్యాయని దేవి ఐఏఎస్ గురువారం నారాయణపేట జిల్లాకు విచ్చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఛాంబర్ లో సమావేశమై స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చర్చించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు




**అక్షర కలం/ ప్రతినిధి:**

ఎన్నికల మోడల్ కోడ్ అమలులో ఉన్నందువలన ఎవరైనా కోడును ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట సిపి విజయ్ కుమార్ తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో గంజాయి, మద్యం సేవించడం, పేకాట ఆడడం చేస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. సివిల్ , క్రిమినల్ కేసులలో ఎవరైనా సెటిల్మెంట్ దండాలు చేస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు. రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియామావళిని పాటించాలని, ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిద్దిపేట సీపీ కార్యాలయంలో సీపీ విజయ్ కుమార్ ప్రెస్ మీట్ నిర్వహించారు. 94 గ్రామపంచాయతీలను సమస్యాత్మక గ్రామపంచాయతీలుగా గుర్తించడం జరిగిందని, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇసుక, మట్టి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల భద్రత కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పోస్ట్ మార్టం రిపోర్ట్ కోసం ఎవరైనా ఒక్క రూపాయి ఇవ్వవద్దు.ఇది ఉచితంగా జరుగాలి , డబ్బులు తీసుకుంటే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆన్లైన్ బెట్టింగ్ కు పాల్పడితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. జర్నలిస్టులపై దాడి చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. బాధిత మహిళల కోసం భరోసా కేంద్రాలు బాగా పనిచేస్తున్నాయని తెలిపారు.

## టి జి మోడల్ స్కూల్ ముల్కనూర్ రాష్ట్రస్థాయి లో కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక

**అక్షర కలం /ప్రతినిధి:**



చిగురుమామిడి మండలం టి జి మోడల్ స్కూల్ ముల్కనూర్ లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం సిఇసి చదువుతున్న విద్యార్థిని శ్రీనిధి రాష్ట్ర స్థాయి అండర్-19 ఇంటర్ కాలేజీ కబడ్డీ క్రీడలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా ఉందని ప్రిన్సిపాల్ హర్జత్ కౌర్ అన్నారు. జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరచిన శ్రీనిధి తన వేగం, చాకచక్యం ఆటలో చూపిన పట్టుదలతో జట్టులో చోటు సంపాదించిందని,ఆమె ప్రతిభను గుర్తించిన క్రీడా అధికారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారన్నారు. పాఠశాల పిడి రమ్య యాదవ్, ఉపాధ్యాయ బృందం,సహ విద్యార్థులు అభినందిస్తూ "శ్రీనిధి కృషి , క్రమశిక్షణ ప్రతి విద్యార్థికి ఆదర్శం" అన్నారు. గ్రామస్థులు కూడా శ్రీనిధి విజయంపై సంతోషం వ్యక్తం చేస్తూ, ఆమె భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ తెలంగాణకు కీర్తి తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు.

## ప్రహ్లాద్ మరణం మున్సిపల్ కుటుంబానికి అపార నష్టం

**అక్షర కలం, మందమర్రి, అక్టోబర్ 09:**

మున్సిపల్ ఉద్యోగుల హక్కుల సాధన కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించి, మున్సిపల్ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపునకు దారి చూపిన మహోన్నత నాయకుడు ప్రహ్లాద్ మరణం మున్సిపల్ కుటుంబానికి అపార నష్టమని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు తెలిపారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రహ్లాద్ మృతికి సంతాపంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఏప్రిల్ 1, 2009 నుండి 010 జీతాల సాధనలో ప్రహ్లాద చూపిన నిబద్ధత, పోరాట స్ఫూర్తి, ఆయన తన సహ ఉద్యోగుల పట్ల చూపిన అనురాగం, అందరికీ ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ లో తాను జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ, ప్రహ్లాద నాయకత్వంలో నిర్వహించిన పోరాట కార్యక్రమాలలో పాలుపంచుకున్నానని గుర్తు చేశారు. మున్సిపల్ ఉద్యమ చరిత్రలో ప్రహ్లాద్ చిరస్మరణీయంగా నిలిచి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ప్రహ్లాద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం సుమతి, రెవెన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఈ వసంత్, సీనియర్ అసిస్టెంట్లు ఏ రాణి, ఈ రాజేశ్వరి, జూనియర్ అసిస్టెంట్లు పున్నమి చందర్, విమల రాణి, జూనియర్ అకౌంటెంట్ వెంకటేష్, శ్రీకర్, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్ సీర్స్ అన్నం సాయి నిఖిల్, ఎం మనోజ్ కుమార్, భుక్య రాజ్ కుమార్, డేటా ప్రాసెసింగ్ అధికారి బి శ్యాంబాబు, ఇంచార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏ రఘురాం, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టంలో పారదర్శకత ప్రామాణికం

### తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09:**



సమాచార హక్కు చట్టంలో పారదర్శకత ప్రామాణికమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు. గురువారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి నుండి ప్రత్యక్ష ప్రసారం ద్వారా హైకోర్టు న్యాయమూర్తి శ్యాంకోషి,



ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సివి ఆనంద్, పిసిసిఎఫ్ సువర్ణ ఇతర అధికారులతో కలిసి ఆర్టిఐవారోత్సవాలు -2025 లో భాగంగా సమాచార హక్కు చట్టంలో పారదర్శకత, జవాబుదారీతనం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ, అక్టోబర్ 12వ తేదీ వరకు సమాచార హక్కు చట్టం వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, సమాచార హక్కు చట్టం నిర్వహణలో పారదర్శకత ప్రామాణికమని, అభ్యర్థులు దరఖాస్తు ద్వారా కోరిన సమాచారాన్ని చట్టం నిబంధనలకు లోబడి అందించాలని, అధికారులు జవాబుదారీతనంతో వ్యవహరించాలని తెలిపారు. అధికారులు సమాచార చట్టాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లాలని, ప్రజా సంఘాల సభ్యులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వికసిత్ భారత్ లో సమాచార హక్కు చట్టం కీలకపాత్ర పోషిస్తుందని, అర్జీదారులు కోరిన సమాచారాన్ని అందించడం ద్వారా ప్రజలను ప్రభుత్వ కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో ప్రతి అంశంపై అవగాహన కలిగిన పౌరులు సమాజాభివృద్ధికి పునాది లాంటి వారని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రతి భారత పౌరులకు వర్తిస్తుందని, ఈ చట్టాన్ని వినియోగించుకుని సమాచారం తెలుసుకోవడం ద్వారా మాట్లాడడం, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పొందడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో జరిగే ప్రతి విషయంపై అవగాహన కల్పించి పూర్తి సమాచారం తెలియజేయడం ద్వారా పారదర్శకమైన ప్రభుత్వ పాలన ప్రజలకు అందుతుందని తెలిపారు. సమాచార హక్కు చట్టాన్ని గౌరవించాలని తెలిపారు. అనంతరం సమాచార హక్కు చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేసిన జిల్లాలు, సంబంధిత అధికారులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీ చిక్కిన చిట్యాల ఎమ్మార్వో

### ఇద్దరి అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు

**చిట్యాల : అక్షర కలం , ప్రతినిధి**



నల్గొండ జిల్లా చిట్యాల మండలం లోని ఎమ్మార్వో కృష్ణా నాయక్ 2 లక్షలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం. చిట్యాల మండలంలోని గుండ్రంపల్లి గ్రామంలో ఉన్న 167, 172 సర్వే నెంబర్ గల భూమికి వెంచర్ చేయడం కోసం మ్యుటేషన్ ప్రక్రియ కోసం రెండు లక్షల రూపాయలు డిమాండ్ చేశారని, ఏసీబీకి వచ్చిన సమాచారంతో గురువారం రోజున సాయంత్రం ఏసీబీ అధికారులు దాడులు చేయగా ఫిర్యాదు దారుడు నుండి 2 లక్షల రూపాయలు తీసుకుంటూ ఉండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు. వీరిని హైదరాబాద్లోనే నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరిస్తామని ఏసీబీ అధికారి బాలకృష్ణ తెలియజేశారు.

## బహుజనుల హక్కుల కోసం పోరాడిన మహానేత కాన్షీరాం

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09:**



బహుజనుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత కాన్షీరాం అని బీఎస్పీ రాష్ట్ర మాజీ జోనల్ కోఆర్డినేటర్ కత్తుల కాన్షీరాం తెలిపారు. బీఎస్పీ వ్యవస్థాపకులు కాన్షీరాం వర్థంతి సందర్భంగా జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో గురువారం బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పి) ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, పార్టీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తో కలిసి కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సెమినార్లో ఆయన మాట్లాడుతూ, కాన్షీరాం సిద్ధాంతాలు సమాజంలో సమానత్వం, న్యాయస్థాపనకు మార్గదర్శకాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు నాగుల కిరణ్ బాబు, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దాగం శ్రీనివాస్, జిల్లా నాయకులు బూడిద మల్లేష్, చెన్నూరు నియోజవర్గ నాయకులు ఎండి మాతిన్ ఖాన్, మందమర్రి పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్, మందమర్రి మండల అధ్యక్షుడు ఎస్కే రహీం బాబా లు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక






# మాస్ జాతర నుంచి మరో పాట


### ఓటేటోలే పాటపై విమర్శలను తిప్పికొట్టిన రవితేజ

రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా కొత్త దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మాస్ జాతర'. అక్టోబర్ 31న రిలీజ్ కానుంది. ఈనేపథ్యంలో 'హుడియో హుడియో' పాటను విడుదల చేయనున్నారు. చిట్టి చిలకా.. చిన్న మొలకా..అంటూ సాగే లిరిక్స్‌ను దేవ్ రాయగా అబ్దుల్ వహాబ్, భీమ్స్ సిసిరోలియో ఆలపించారు. ఇటీవల ఇందులోని 'ఓలే ఓలే' లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ పాట లిరిక్స్‌లో అసభ్య పదాలు ఉన్నాయిని విమర్శలు వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రవితేజ, దర్శకుడు ఈ విమర్శలపై స్పందించారు. కొన్నిటిపై బోల్డ్ మూవీలు అనే ముద్ర వేస్తారు. అలాంటి వాటితో ఎవరికీ ఇబ్బంది రాదు. కానీ, వారికి నా సినిమాతో మాత్రమే సమస్య వచ్చింది. మా గ్రామాల్లో స్థానికంగా జరిగే ఉత్సవాల్లో కొంతమంది చిన్న చిన్న కథలను పాటలుగా చెబుతుంటారు. వాళ్లు తిట్టుకున్నట్లు అనిపిస్తుంది కానీ, వాస్తవానికి వాళ్లు చాలా ప్రేమగా మాట్లాడుకుంటారని దర్శకుడు భాను అన్నారు. విమర్శలు చేసేవారు కేవలం పాటలోని కొన్ని పదాలను మాత్రమే చూస్తున్నారు. తర్వాత వచ్చే సరదా సంభాషణలను చూడడం లేదు. సినిమా చూశాక ఈ పాట వెనక ఉన్న అసలు కథ మీకు అర్థమవుతుంది. ప్రేక్షకులకు అందరికీ ఈ పాట నచ్చుతుంది. అయినా ఇప్పుడు ఇంగ్లిష్‌లో కొన్ని పదాలు సాధారణం అయిపోయాయి. వాటిని తెలుగులో చెప్పినప్పుడే కొందరికి సమస్య వస్తుందని రవితేజ చెప్పారు. ఇక ఈ పాట సినిమాలో సన్నివేశానికి సరిగ్గా సరిపోతుందని శ్రీలీల అన్నారు.



# కాంతారా మూవీ అద్భుతంగా ఉంది

### కేంద్రమంత్రి కుమారస్వామి కితాబు



కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో వచ్చిన కాంతార చాప్టర్ 1 సినిమా చూసిన కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి ప్రశంసల జల్లు కురిపించారు. కాంతార చిత్రాన్ని తన సతీమణి అనిత కుమారస్వామితో కలిసి న్యూఢిల్లీలో వీక్షించిన కుమారస్వామి.. సినిమా చూసిన అనంతరం ఆయన తన సంతోషాన్ని ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ఈ సందర్భంగా కాంతార: చాప్టర్ 1 చిత్రాన్ని అద్భుత కళాఖండంగా అభివర్ణించారు. కాంతార అనేది కన్నడ అస్థిత్వాన్ని గొప్పగా అద్భుతంగా ఆవిష్కరించిన వేడుక. ఇది మన సాంస్కృతిక సారాన్ని హృదయాన్ని హత్తుకునే విధంగా, అత్యంత వాస్తవికంగా చిత్రీకరించింది. ఈ సినిమా తనను విపరీతంగా ఆకట్టుకుందని తెలిపాడు. ఈ సినిమా ఇంతటి విజయం సాధించినందుకు రిషబ్ శెట్టితో పాటు చిత్ర బృందానికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపాడు. 2022లో సంచలనం సృష్టించిన 'కాంతార' చిత్రానికి ఇది ప్రీక్వెల్‌గా వచ్చింది.





# లోక సినిమాతో హిట్ సాధించిన కళ్యాణి



లోక సినిమాతో రూటు మార్చేసింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ హిట్‌గా నిలువడమే కాదు.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. అత్యధిక గ్రాస్ సాధించిన సౌతిండియన్ ఫీ మేల్ సెంట్రిక్ మూవీగా నిలిచింది. మాలీవుడ్ లో గత రికార్డులు బీట్ చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. కళ్యాణి ప్రియదర్శన్ మళ్లీ గ్లామరస్ అవతార్‌లోకి మారిపోయింది. ఎవరూ ఊహించని విధంగా సూపర్ గ్లామర్ రోల్‌లో దర్శనిమిచ్చింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ భామ కమర్షియల్ సినిమా హీరోయిన్‌గా ట్రాన్స్‌ఫార్మేషన్ అయిన తీరుకు షాక్ అవుతున్న ఫాలోవర్లు, నెటిజన్లు.. ఈ సాంగ్‌లో వేసిన స్టెప్పులకు ఫిదా అవుతున్నారు.గ్లామరస్ పాత్ర గురించి కళ్యాణి ప్రియదర్శన్ మాట్లాడుతూ.. ఓ యాక్టర్‌గా నేను ఇదివరకెన్నడూ చేయని పాత్రలను చేయాలని నాకు నేను చాలెంజింగ్‌గా తీసుకుంటా. ఈ పాటలో అలాంటి కొన్ని మూమెంట్స్ ఉన్నాయి. నా డైరెక్టర్ భువనేశ్ ఈ విషయం గురించి నాకు చెప్పినప్పుడు.. అతడు ఉ।నితి। కథకు చాలా ముఖ్యమైన అందమైన కమర్షియల్ మ్యూజికల్ పీస్‌ను అద్భుతంగా ఎలా తీశాడోనని అనిపించింది. దీనివెనుకున్న కారణాలు చాలా శక్తివంతమైనవి. ఏదైనా కొత్తగా చేయాలని.. చాలా బాగా కష్టపడటం జరిగింది.

# ఓటిటిలోకి వార్-2 ఎంటర్




బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ నటుడు ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం వార్. కియారా అద్వానీ ఈ సినిమాలో కథానాయికగా నటించగా.. అనిల్ కపూర్, అశుతోష్ రాణా, అలియాభట్, బాబీ దేవోల్, శర్వారీ వాఘ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించగా.. యష్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మించాడు. ఈ చిత్రం ఇండెపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం అక్టోబర్ 9 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇండియన్ రా ఏజెన్సీలో ప్రముఖుడైన ఏజెంట్ కబీర్(హృతిక్) కిరాయి హంతకుడిగా మారి హత్యలు చేస్తుంటాడు. ఇదిలావుంటే.. చైనా, రష్యా, శ్రీలంక, మయన్మార్, బంగ్లాదేశ్ దేశాలన్నీ ఒక కోటరీగా మారి, 'కలి' పేరుతో ఇండియా పతానానికి ఎ÷-లాన్ చేస్తాయి. ఈ మిషన్‌ని కబీర్‌కు అప్పజెబుతాయి. కబీర్‌ను అడ్డుకునేందుకు విక్రమ్ చలపతి (జూనియర్ ఎన్టీఆర్) రంగంలోకి దిగుతాడు. అసలు కబీర్‌కీ, విక్రమ్‌కు మధ్య ఉన్న బంధం ఏంటి? 'కలి' వల్ల భారత ప్రధానికి పొంచివున్న ముప్పును వీరిద్దరూ ఎలా ఆపారు? ఈ మిషన్‌లో వింగ్ కమాండర్ కావ్య లూత్ర(కియారా అద్వానీ) పాత్ర ఏంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.

# మళ్లీ అవకాశాలు పట్టుకుంటున్న పూజా



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్ టాలెంటెడ్ భామల్లో టాప్‌లో ఉంటుంది పూజాహెగ్డే. తమిళం, హిందీ, తెలుగు భాషల్లో టాప్ స్టార్లతో కలిసి నటించి వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఈ పొడుగు కాళ్ల సుందరికి తెలుగులో హిట్ పడక చాలా కాలమే అవుతుంది. తెలుగులో కూడా బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంటున్న మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్. ఈ లీడింగ్ హీరో రవి నెలకుడిటి దర్శకత్వంలో ఓ తెలుగు సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్‌లో జెట్ స్పీడ్‌లో షూటింగ్ కొనసాగుతోంది. ఈ సినిమాతో లాంగ్ గ్యాప్ తర్వాత పూజా హెగ్డే మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తాజా కథనాల ప్రకారం ఈ సినిమా కోసం పూజా హెగ్డే ఏకంగా రూ.3 కోట్లు పారితోషికం తీసుకుంటుందని టాక్. అయితే రెమ్యునరేషన్ భారీగా డిమాండ్ చేస్తున్న కారణంగా పూజాహెగ్డే తెలుగు సినిమాలకు దూరమైందని కొన్ని రోజుల క్రితం వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ దుల్కర్ సల్మాన్ టీంకు ఈ విషయంలో ఎలాంటి అభ్యంతరాలు లేకపోవడంతో పూజా హెగ్డేను తమ టీంలోకి తీసుకుందట. ఇక ఈ పుకార్లకు ఫుల్ స్టాప్ పెడుతూ తెలుగులో దుల్కర్ సల్మాన్ సినిమాతో మళ్లీ ఫాంలోకి రావాలని చూస్తున్నట్టు అర్థమవుతుంది. ఇటీవలే రజినీకాంత్ నటించిన కూలీ సినిమాలో మోనికా సాంగ్‌లో మెరిసింది పూజా హెగ్డే. ఈ పాటలో అందాలు ఆరబోస్తూ కుర్రకారుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. కూలీ సాంగ్ భారీ హిట్ అయింది. ఇక దుల్కర్ సల్మాన్ సినిమా బ్లాక్ బస్టర్ అయితే పూజాహెగ్డేకు తెలుగులో మళ్లీ మంచి రోజులు వచ్చినట్టేనని చెప్పొచ్చు.

# మీసేవ కేంద్రాన్ని పరిశీలించిన మండల తహశీల్దార్ సతీష్

## మీసేవ కేంద్రం సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

## మండల తహశీల్దార్ కు వినతి పత్రం



**అక్షర కలం, మందమర్రి, అక్టోబర్ 09:**

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గల మీ సేవ కేంద్రం నిర్వాహకులు ప్రజలను ఇబ్బందుల గురిచేస్తున్నారని వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష పార్టీ నాయకులు, యువ నాయకులు, సోషల్ మీడియా వారియర్లు కోరారు. గురువారం పట్టణ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గల మీ సేవ కేంద్రాన్ని మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా మీ సేవ కేంద్రం పరిధిలో ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన అఖిలపక్ష పార్టీ నాయకులు, యువ నాయకులు, సోషల్ మీడియా వారియర్లు ఆయనకు మీ సేవ కేంద్రం సిబ్బంది పనితీరు పై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ, పట్టణ ప్రాంత ప్రజలకు పౌర సౌకర్యాల సేవలు నిమిత్తం మీసేవ కేంద్రానికి వస్తున్న విద్యార్థులను, యువకులను, వృద్ధులను అవహేళన చేస్తూ, ప్రజలతో దురుసుగా వ్యవహరిస్తూ, ప్రజలకు తెలియని విషయాల గురించి సలహాలు సూచనలు ఇవ్వకపోగా, వారిని బెదిరిస్తూ, సమయపాలన పాటించకుండా మీసేవ కేంద్రం మేనేజర్ ఉపేందర్, ఇంచార్జ్ జనార్దన్ లు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ సతీష్ సానుకూలంగా స్పందించి, తగు విచారణ నిర్వహించి, చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అఖిల పక్ష పార్టీల నాయకులు, యువ నాయకులు ఆకారం రమేష్, బండి శంకర్, దినేష్, శేఖర్, బండారి రాజేశం, కత్తి రమేష్, మాయ రమేష్, సీపెల్లి సాగర్, రాయబారపు కిరణ్, చిప్పకుర్తి శశిధర్, ఎండి జావిద్ ఖాన్, క్రాంతి, రాజు లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి





**వలిగొండ అక్టోబర్ 09 అక్షరకలం**

:ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు తలెత్తకుండా,అవసరమైన చర్యలు ఎప్పటికప్పుడు చేపట్టాలని రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు.గురువారం జిల్లాలో వలిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి,ఆయన వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు ఆరబోసిన ధాన్యాన్ని,ప్యాడి ఫ్యాన్లతో తాలు లేకుండా పడుతున్న తీరును,మట్టి,తాలు వేరు చేసే యంత్రాలను పరిశీలించారు.అదే విధంగా రైతులకు ధాన్యం నింపేందుకు సరిపోయే బస్తాలు ఉన్నాయా లేదా అని గన్ని బ్యాగుల గోడౌన్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.బీహార్ ఎన్నికల దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హమాలీల కొరత ఏర్పడవచ్చుని,అందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం హరికృష్ణ,డిఎస్ఓ రోజారాణి,డిటి బాలమణి, కార్యదర్శి వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థుల సంక్షేమం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తాం..

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ,అక్షర కలం ప్రతినిధి :**

పాఠశాలల విద్యార్థుల పట్ల ప్రత్యేకించి విద్యార్థుల భద్రత పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించిన సహించేది లేదని అన్నారు. గత నెల 4 న నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న మాస్టర్ మైండ్స్ పాఠశాలలో బస్సు కిందపడి మృతి చెందిన చిన్నారి జశ్విత కేసు విషయం బాధాకరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ మాస్టర్ మైండ్స్ పాఠశాల సంఘటన పై విచారణ సందర్భంగా యాజమాన్యం నిర్లక్ష్యం స్పష్టంగా తేలిందని, ముఖ్యంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తనిఖీలో కూడా బస్సు ఫుట్ బోర్డు ఎత్తుగా ఉండడం, బస్సులో ఆయా లేకపోవడం,గ్రిల్స్ లేకపోవడం, పాఠశాల గ్రౌండ్లో విద్యార్థులు తిరుగుతున్నప్పటికీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడపడం వంటి అంశాలు విచారణలో దృష్టికి వచ్చినట్లు తెలిపారు. అందువల్లనే మాస్టర్ మైండ్స్ పాఠశాలను సీజ్ చేయడం జరిగిందని ,అయితే పాఠశాలలో చదివే విద్యార్థులకు నష్టం జరగకూడదన్న ఉద్దేశంతో మానవతా దృక్పథంతో నోటీసులు జారీచేసి పాఠశాలను తాత్కాలికంగా మాత్రమే సీజ్ చేయడం జరిగిందని, అంతేకానీ ఎలాంటి కక్ష సాధింపు చర్య కాదని స్పష్టం చేశారు. ఈ విషయంలో జిల్లా యంత్రాంగం పారదర్శకంగా ఉందని తెలిపారు.జిల్లా పాలనాధికారిగా, ఒక తల్లిగా తీసుకున్న ఈ చర్య పై తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యాలు, ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ సైతం ఆలోచించాలన్నారు. పాఠశాలల్లో జరిగే ఇలాంటి సంఘటనలను తల్లి దండ్రులు కూడా తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మాస్టర్ మైండ్స్ పాఠశాల బస్సు సంఘటన విషయంలో హైకోర్టు పూర్వాపరాలను పరిశీలించిన మీదట పాఠశాల యాజమాన్యంపై కొత్తగా చర్యలు తీసుకొనే స్వేచ్ఛను జిల్లాయంత్రాంగానికి ఇస్తూ ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. మాస్టర్ మైండ్స్ పాఠశాల ఉదంతాన్ని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, విద్యార్థుల భద్రత దృష్ట్యా త్వరలోనే జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఆడిట్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

# కారుణ్య నియమకాలను పోగొడుతున్న గెలిచిన సంఘాలు

## ఆరు నెలలుగా జరగని మెడికల్ బోర్డు

## యాజమాన్యానికి వంతా పాడుతున్న గెలిచిన సంఘాలు



**అక్షర కలం, మందమర్రి, అక్టోబర్ 09:**

సింగరేణిలో గతంలో ఈ సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను 20 ఏళ్ల అనంతరం కష్టపడి కారుణ్య నియామకాల పేరుతో సాధిస్తే, మరల ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ యూనియన్లు వాటిని పోగొడుతున్నాయని సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) కేంద్ర ఉపాధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు జె శ్రీనివాస్ లు ఆరోపించారు. గురువారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం భాజాప్తుగా కార్మికులు సర్ఫేస్ లో ఉన్నారని, ఐఈడి ప్రకారం తాము మెడికల్ ఇన్వాల్యుడేషన్ ఇవ్వలేమని గంటా పథంగా చెబుతున్న, ఆరు నెలలైనా సోయి లేక, యాజమాన్యంతో కుమ్మక్కై, మెడికల్ ఇన్వాల్యుడేషన్ ను అటకెక్కించే చర్యలకు పాల్పడుతున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మొన్న లాభాల బాటలో కార్మికుల కడుపు కొట్టి, బారాన వచ్చేదాన్ని చారానా ఇచ్చిన సింగరేణిలో గెలిచిన సంఘాలైన ఏఐటియుసి, ఐఎన్టీయూసీ లు సప్పుడు చేయలేదని విమర్శించారు. అదేవిధంగా దసరా పీహెచ్డీ కోలిండియాలో అక్టోబర్ 3న ఇచ్చినా, సింగరేణిలో ఇప్పించడంలో గెలిచిన సంఘాలు పూర్తిగా విఫలమయ్యారన్నారు. గుర్తింపు కాల పరిమితి ముగిస్తున్నందున కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో కార్మికుల సొంతింటి పథకం, కొత్త గనులు, కొత్త పనుల ఊసే లేదని ఆరోపించారు. పెరాక్టైడ్ పై ఐటి తిరిగి చెల్లింపు కోలిండియాలో కార్మికులకు అధికారులకు, సింగరేణిలో అధికారులకు మాఫీ చేస్తున్న దానిని సింగరేణి కార్మికులకు మాత్రం గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ఇప్పించడం లేదన్నారు. సింగరేణిలో గెలిచిన సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎన్టియుసి లు అది తెస్తాం, ఇది తెస్తాం అని అనడమే తప్ప తెచ్చింది శూన్యమని ఎద్దేవా చేశారు. కంపెనీ పాలసీ ప్రకారం వచ్చే జనరల్ అసిస్టెంట్ పదోన్నతులను, ప్రతి సంవత్సరం పెరిగే ఇంక్రిమెంట్లను తామే సాధించామని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో లాగా వారి కల్లబొల్లి కబుర్లు వినే కార్మికులు ప్రస్తుతం సింగరేణిలో లేరని, అందరూ చదువుకున్న యువతరం ఉందని తెలిపారు. గెలిచిన సంఘాల అవినీతిని, యాజమాన్యంతో వారు పడుతున్న లాలూచీని కార్మికులు గమనిస్తున్నారని, వాటికి చరమగీతం పాడేందుకు కార్మికుల సిద్ధంగా ఉన్నారన్నారు. అధికార సంఘాలకు కర్ర కాల్చి వాత పెట్టే సమయం ఆసన్నమైందని, వచ్చే సింగరేణి ఎన్నికల్లో కార్మికులే చైతన్యవంతులై, వారికి బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, రామస్వామి లు పాల్గొన్నారు.

# ఆదిపత్యశక్తుల కుట్రలను తిప్పి కొడతాం... మా వాటా మాకు దక్కాల్సిందే

**అక్షర కలం/ ప్రతినిధి :**

ఈ దేశంలో ఈ రాష్ట్రంలో మేమెంతమందిమో మాకు అంత వాటా మా అణగారిన కులాల వర్గాలు అందరిదీ అదే బాట,జనాభా దామాషా ప్రాతిపదికన ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఈ దేశంలో వచ్చిన ఉద్యమాల ఫలితంగా ఈ రాష్ట్రంలో చేసినటువంటి ఉద్యమాల ప్రభావం కారణంగా ఆనాడు 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిందని తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్ధన్ గౌడ్ అన్నారు.గురువారం స్థానిక నల్లగొండ పట్టణంలోని చౌరస్తా వద్ద ఉన్న పూలే విగ్రహం ముందు 42% రిజర్వేషన్ పట్ల ఆదిపత్య శక్తుల కుట్రలు నిరసిస్తూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రం లోపల బీసీలు చేసినటువంటి ఉద్యమాల ఫలితంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ పై రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి గవర్నర్ వద్దకు పంపడం జరిగింది అన్నారు. కానీ ఆదిపత్య శక్తులు అడుగడుగునా రిజర్వేషన్ల పెంపును అడ్డుకుంటున్నారని వారన్నారు. ఈ దేశంలోపల ఈ రాష్ట్రం లోపల 60 శాతానికి పైబడి ఉన్న బీసీలు 42 శాతానికి అంగీకరించినప్పటికీ కూడా మా ఫలాలను అడ్డుకోవడం ముమ్మాటికీ ఆధిపత్య శక్తుల కుట్రలే అన్నారు. మేము గొంతమ్మ కోరికలు కోరడం లేదని న్యాయబద్ధంగా మాకు దక్కాల్సిన వాటా కోసం మాత్రమే



పోరాడుతున్నామన్నారు. ఇందిరా సహని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో 50 శాతం పరిమితి దాటోద్దని ఉందని పదేపదే న్యాయ వ్యవస్థ మందు ఉంచుతున్నారని, ఇదే ఆదిపత్య శక్తులు ఇదే బిజెపి ప్రభుత్వం ఆధిపత్య వర్గాలకు అనుకూలంగా 2022లో 103 వ రాజ్యాంగ సవరణ చేసి 50 శాతం పరిమితిని ఉల్లంఘించి ఈడబ్ల్యూఎస్ పేరుతో 10 శాతం రిజర్వేషన్లు పొందారని ఇది రాజ్యాంగ ఉల్లంఘన కాదా అన్నారు. భారత రాజ్యాంగంలోనూ చట్టంలోను ఎక్కడ కూడా 50% రిజర్వేషన్ల పరిమితి దాటోద్దని పేర్కొనలేదని వారన్నారు. 2022లో జనహిత్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ఈడబ్ల్యూఎస్ కోటాలో 10 % పెంచడం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందని పిడిచిన తరఫున సుప్రీంకోర్టులో వాదనలు వినిపించినప్పుడు ఆనాటి బిజెపి ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తూ 50 శాతం పరిమితి అనేది సాధారణ నియమం మాత్రమే కానీ చట్టంలో ఎక్కడ పేర్కొనబడలేదని చెప్పారు. అదేవిధంగా చంద్రచూడు ధర్మాసనం రిజర్వేషన్ల విషయంలో తీర్పునిస్తూ 50 శాతం రిజర్వేషన్ అనేది సాధారణ నియమం మాత్రమే కానీ దాన్ని కఠినంగా అమలు చేయాల్సిన అవసరం లేదని నొక్కి చెప్పిందన్నారు. నేడు ఈ దేశంలో 5 శాతం లేని ఆధిపత్య శక్తులు 10 శాతం ఫలాలు అనుభవిస్తున్నప్పుడు 70 శాతం ఉన్న బహుజన వర్గాలం 42% అనుభవించడంలో ఎట్లా అన్యాయమైతుందన్నారు.తమిళనాడు రాష్ట్రంలో బీసీలకు 69 శాతం రిజర్వేషన్లు కల్పించబడుతున్నప్పుడు తెలంగాణ లో ఎంధుకు అతీతం అన్నారు.మా జనాభా ధామాషా ప్రాతిపదికన మా వాటా మాకు అందకుండా ఆధిపత్య శక్తులు కుట్రలు చేస్తున్నారని రాభోయే కాలంలో జరగబోయేది రణరంగమైన యుద్ధమే అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది జోగు నగేష్ ముదిరాజ్ , బిసి రాజ్యాధికార సమితి నల్గొండ జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ మార్గం సతీష్ కుమార్ ,జిల్లా ఉపాధ్యక్షులు గడగోజు విజయకుమార్ ,పట్టణ అధ్యక్షులు చిన్నోజు రాజు ,బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు కన్నబోయిన రాజు యాదవ్ ,పొగాకు రవికుమార్ యాదవ్, శ్రీకాంత్ ,తరుణ్ యాదవ్ ,మహేష్ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్ తో మహిళలకు మరింత భరోసా

## ఇబ్బందులు ఎదురైతే షీ టీంను సంప్రదించాలి

## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09:**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిదిలోని మహిళలు, బాలికలు, విద్యార్థిని విద్యార్థుల భద్రతే షీ టీం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం ప్రకటనలో తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో రెండు షీ టీం బృందాలు పని చేస్తున్నాయని షీ టీం ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలల, పాఠశాలలు, కళాశాలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఆత్మహత్యలు, డ్రగ్స్, బాల్య వివాహాలు, వరకట్నం చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై, డయాల్ 100, టి సేఫ్ యాప్ మహిళ భద్రత, రక్షణ చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, ఆన్లైన్, క్యూఆర్ కోడ్, వాట్సప్ లలో సైతం ఫిర్యాదులు స్వీకరిస్తున్నారన్నారు.



మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే వారు, సైబర్ నేరగాళ్లపై సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలు, బాలికలు, విద్యార్థులు షీ టీం సేవలు ఉపయోగించుకోవాలని సూచిస్తూ, ఎల్లవేళలా అందుబాటులో ఉండి, సేవలు అందిస్తామని తెలిపారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన, అసభ్యకరంగా ప్రవర్తించిన, మాట్లాడిన విద్యార్థినిలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700, పెద్దపల్లి జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386, మంచిర్యాల జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 కి కాల్ చేసి, వాట్సాప్ లలో సందేశం పంపించి లేదా డయల్ 100 కు ఫోన్ చేసి, తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. సెప్టెంబర్ నెలలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీమ్స్ కి మొత్తం 66 పిర్యాదులు రావడం జరిగిందని. ఈ 66 ఫిర్యాదుల్లో 06 ఫిర్యాదులు నేరుగా షీ టీమ్స్ రామగుండం కార్యాలయాలకు (పెద్దపల్లి జిల్లా, మంచిర్యాల జిల్లా షీ టీమ్స్) అందాయన్నారు. ఒక్క ఫిర్యాదు వాట్సాప్ నెంబర్ లో అందిందని, 59 కేసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాయని వివరించారు. అదేవిధంగా 07 ఫిర్యాదుల్లో ఈ పెట్టీ కేసులు 1, కౌన్సెలింగ్ చేసినవి 4, సంబందింత పోలీస్ స్టేషన్‌కి రిఫర్ చేసినవి 1, తదుపరి విచారణలో ఉన్నవి 1 కలవని తెలిపారు. షీ టీమ్స్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో పబ్లిక్ ప్రదేశాలు, పార్కులు, షాపింగ్ మాల్ ప్రాంతాల్లో డే కాయ్ ఆపరేషన్స్ నిర్వహించాయని, ఈ ఆపరేషన్ లో మొత్తం 59 మందినీ పట్టుకుని, ఈ పెట్టీ కేసులు నమోదు చేసి, వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ చేసి, హెచ్చరించి పంపించడం జరిగిందన్నారు. ఈ 59 రెడ్ హ్యాండెడ్ కేసుల్లో ఈ పెట్టీ కేసులు 10 నమోదు కాగా, కౌన్సెలింగ్ చేసినవి 06, హెచ్చరించి విడిచిన కేసులు 43 కలవు అని తెలిపారు. షీ టీమ్స్ సెప్టెంబర్–2025 నెలలో పెద్దపల్లి జోన్ పరిధిలో 20, మంచిర్యాల జోన్ పరిధిలో 20, మొత్తం 40 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా షీ టీమ్స్ సెప్టెంబర్–2025లో పెద్దపల్లి జోన్ పరిధిలో 87, మంచిర్యాల జోన్ పరిధిలో 96 మొత్తం:183 హాట్‌స్పాట్లను సందర్శించారని తెలిపారు.

# కాన్షీరాం ఆశయ సాధనకు కృషి చేయాలి

**వలిగొండ అక్టోబర్ 09 అక్షరకలం:**

కాన్షీరాం ఆశయ సాధనకు కృషి చేయాలని,బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు సుక్క శ్రీకాంత్ అన్నారు. బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కాన్షీరాం 19వ వర్ధంతిని గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనారిటీలకు,రాజ్యాంగం అమలు కోసం కాన్షిరాం కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్, గుండు కృష్ణ,సాయిని యాదగిరి,సంగిశెట్టి క్రిస్టఫర్,మస్కు నరసింహ,చేగురి అజయ్,ఎడవెల్లి చందు, విజయ్,రాజు,కృష్ణస్వామి, వెంకటేశం,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు



# గుర్తుతెలియని లారీ ఢీకొని హెూంగార్డు మృతి.

**రామన్నపేట: అక్షర కలం, ప్రతినిధి**



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ చేస్తూ విధులు నిర్వహిస్తున్న హెూంగార్డ్ ను గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందిన సంఘటన గురువారం రామన్నపేటలో చోటుచేసుకుంది. రామన్నపేట పట్టణం లోని సుభాష్ చౌరస్తా లో వాహనాలు తనిఖీ చేస్తూ విధులు నిర్వహిస్తున్న హెూంగార్డ్ ఉపేందర్ ను గురువారం ఉదయం 4:10 నిముషాలకు గుర్తు తెలియని కంటైనర్ వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడిది స్వగ్రామం రామన్నపేట మండలం లోని సిరిపురం చెందినవాడని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామన్నపేట ఎస్సై నాగరాజు తెలియజేశారు

# నేటి యువతకు ఆదర్శం చేగువేరా- డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదరణ వినయ్ కుమార్



**అక్షర కలం/ కారేపల్లి:**

ప్రపంచ యూత్ ఐకాన్ గా, ప్రజా సమస్యలపై పోరాడుతూ యువత ఎదుర్కొనే సమస్యలకు పోరాటమే మార్గమని జీవితాంతం సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి ప్రాణం అర్పించిన విప్లవ వీరుడు నిత్య స్ఫూర్తి ప్రదాత చేగువేరా అని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదేర్ల వినయ్ కుమార్ కొనియాడారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో చేగువేరా 59వ వర్ధంతిని గురువారం కారేపల్లి లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధర్ల వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ యూత్ ఐకాన్ యంగ్ డైనమిక్ లీడర్...ప్రవహించే ఉత్తేజం.. భయపడటం ఎప్పుడైతే మానెస్థమో..అప్పుడే మన జీవితం మొదలైనటు...ఒకరి కాలికింద బానిసల బ్రతికే బదులు లేచి నిలబడి ప్రాణం వదిలేయడం మేలు...ప్రపంచంలో ఎప్పుడు, ఎవరికీ అన్యాయం జరిగిన స్పందించడానికి సిద్దంగా ఉండు...అన్న చే మాటలకు కట్టుబడి "చే గువేరా"స్ఫూర్తితో ముందుకు నడవడమే...నేటి యువత సమాజంలో అన్యాయాలను, దోపిడీని ఎదిరించి,చే గువేర స్ఫూర్తిని కొనసాగించడమే"చే"కి ఇచ్చే నిజమైన నివాళి అని నేటి యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం,యువతపై ప్రభావం చూపుతున్న విష సంస్కృతి, ఉపాధికై ఉద్యమించాలి అని ఒక యువతకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రక్షించే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయిపై మతోన్మాద మూకలు సనాతన ధర్మం పేరుతో దాడి చేయడం దుర్మార్గమని ఈ సంఘటన నేడు కేంద్రాన్ని పరిపాలిస్తున్న బిజెపి ఉన్మాద భావజాలం కారణంగానే జరిగిందని ఆధర్ల వినయ్ కుమార్ విమర్శించారు. జస్టిస్ బి ఆర్, గవాయ్ జరిగిన దాడి భారత రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా భావించాలని ఈ ఉన్మాద చర్యలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించటమే మార్గమని, భిన్నత్వంలో ఏకత్వమే భారత దేశ ఆత్మ అని, దానిపై దాడి జరగడమే అని యువత, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డం దిలీప్ కుమార్, ఎర్నాగి సంపత్ ఎస్.కె సలీం, చిలుముల కమలాకర్, అదెర్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యరాజ్యసమితి సమావేశాలకు హాజరు కావడం గర్వకారణం

## పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ

## అంతర్జాతీయ వేదికపై దేశానికి ప్రాతినిధ్యం

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09:**

న్యూయార్క్ లో జరుగుతున్న 80వ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం గర్వంగా ఉందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. సీనియర్ పార్లమెంటరీ నేతల నేతృత్వంలో ఎంపీల బృందం ఈ అంతర్జాతీయ సమావేశంలో పాల్గొనేందుకు బుధవారం న్యూయార్క్ చేరుకుంది. ఈ సందర్భంగా బృందం భారత శాశ్వత మిషన్ వద్ద వివిధ అంతర్జాతీయ సమావేశాలు, ద్వైపాక్షిక చర్చలు, థీమ్ ఆధారిత చర్చల్లో పాల్గొననుంది. ఈ సమావేశంలో ప్రధానంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, పేదరిక నిర్మూలన, వాతావరణ మార్పు, శుద్ధ శక్తి వనరుల సమాన ప్రాప్తి, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టి, ప్రపంచ శాంతి, భద్రత, దక్షిణ – దక్షణ సహకారం తదితర అంశాలపై ఎంపీల బృందం చర్చలు జరపనున్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, భారతదేశం శాంతి సమానత్వం అభివృద్ధి పట్ల అంకితభావంతో ఉందని తెలిపారు. ఒకే ప్రపంచం, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు అనే దృక్పథంతో దేశం ప్రపంచ ఐక్యతకు కట్టుబడి ఉందన్నారు. దేశ ఎంపీల బృందంలో ఒకరిగా ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం. కాగా దశాబ్ద కాలం



తర్వాత భారత పార్లమెంట్ నుండి మల్టీ పార్టీ ప్రతినిధి బృందం ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో పాల్గొనడం చారిత్రాత్మక పరిణామంగా భావించ బడుతుందని, ఇది దేశ ప్రజాస్వామ్య బలాన్ని అంతర్జాతీయ వేదికపై చాటి చెప్పిందని యునైటెడ్ నేషన్స్ భారత శాశ్వత మిషన్ కార్యాలయం ప్రకటనలో తెలిపింది.

**న్యూయార్క్ లో మహాత్మా గాంధీకి నివాళులు అర్పించిన ఎంపీ వంశీ**

ఐక్యరాజ్యసమితి 80వ సర్వసభ్య సమావేశాల కోసం అమెరికా పర్యటనలో ఉన్న పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ కృష్ణ న్యూయార్క్‌లోని యునైటెడ్ నేషన్స్ ప్రధాన కార్యాలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి దేశ ప్రతినిధి బృందంతో కలిసి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీ కృష్ణ మాట్లాడుతూ, అహింస, శాంతి, సత్యం అనే విలువలను ప్రపంచానికి పరిచయం చేసిన మహాత్మా గాంధీ ఆలోచనలు నేటికీ ప్రపంచ దేశాలకు మార్గదర్శకాలు అని తెలిపారు. దేశ ప్రతినిధిగా ఐక్యరాజ్యసమితిలో పాల్గొనడం గర్వకారణమని, దేశం కోసం పని చేసే దిశగా తాను కట్టుబడి ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ ప్రతినిధులు, ప్రవాస భారతీయులు, పాల్గొన్నారు.



# ఖమ్మం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల పరిశీలన

**రూ.25.41 కోట్లతో మోడల్ స్టేషన్‌గా రూపుదిద్దుకుంటున్న రైల్వే స్టేషన్.**

**ప్రయాణికుల సౌకర్యాలే బీజేపీ ప్రభుత్వ ధ్యేయం.**

**బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.**







**.అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గురువారం ఈ పనుల పురోగతిని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ప్రత్యక్షంగా పరిశీలించారు. స్టేషన్ ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణ పనులను ఆయన రైల్వే అధికారులతో కలిసి సమీక్షించి, అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా రైల్వే వ్యవస్థను ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్దుతున్నాం. ఖమ్మం రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం రూ.25.41 కోట్ల నిధులు కేటాయించబడి, పనులు దశలవారీగా వేగంగా సాగుతున్నాయి. ఈ స్టేషన్ ద్వారా రోజూ 83 రైళ్లు ప్రయాణికులకు సేవలందిస్తున్నాయి. సూపర్‌ఫాస్ట్ రైళ్లు, ఎక్స్‌ప్రెస్ రైళ్లు, ప్రధాన నగరాలకు వెళ్లే పలు రైళ్లు ఇక్కడ ఆగుతుండటంతో ఖమ్మం రైల్వే స్టేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది" అని ఆయన తెలిపారు.స్టేషన్ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రధాన భవనం ముఖద్వారం పునర్నిర్మాణం, ఆకర్షణీయమైన ప్రధాన ప్రవేశ ద్వారం నిర్మాణం, 12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం, రెండు ఎస్కలేటర్లు, రెండు లిఫ్టులు ఏర్పాటు, ఆధునిక వేటింగ్ హాల్స్, శుభ్రమైన వాష్‌రూములు, డిజిటల్ డిస్‌ప్లే బోర్డులు, విస్తృత పార్కింగ్ సదుపాయాలు వంటి పనులు జరుగుతున్నాయి. అదనంగా ప్రయాణికుల భద్రత కోసం సీసీటీవీ కెమెరాలు, సెక్యూరిటీ కంట్రోల్ రూమ్ వంటి ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ప్రయాణికుల రక్షణ కోసం సిఆర్పిఎఫ్ పోలీస్ స్టేషన్ భవనం నిర్మాణం కూడా కొనసాగుతోంది.బీజేపీ ప్రభుత్వం ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సేవలు అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతోంది. అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత ఖమ్మం రైల్వే స్టేషన్ తెలంగాణ రాష్ట్రంలో ఒక మోడల్ స్టేషన్‌గా నిలుస్తుంది. ఇది ఖమ్మం ప్రజలకు గర్వకారణంగా మారుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి డి. వాసుదేవరావు, పాలేరు నియోజకవర్గ మాజీ అభ్యర్థి నున్న రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, జిల్లా సెక్రటరీ తొండెపు సైదేశ్వరరావు, జిల్లా నాయకులు వేల్పుల సుధాకర్, మంద సరస్వతి, మార్తి ప్రసాద్, ఈదుల భద్రం, గడిల నరేష్, ఆర్.వి.ఎస్. యాదవ్, దుద్దుకూరి కార్తీక్, పసుమర్తి సతీష్, డి.కొండ శ్యామ్, శాసనాల సాయిరాం, మండల నాయకులు పాలెపు రాము, కడుదుల ప్రభాకర్, నాగవల్లి రామచంద్రం, గుత్తా వంశీ, భూక్య బాలాజీ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టితో మంత్రి తుమ్మల సమావేశం

**- సీతారామ ప్రాజెక్టు పనుల వేగవంతానికి చర్యలు - మంత్రి తుమ్మల వెల్లడి**

**ఖమ్మం జిల్లాలో అభివృద్ధి పనులు పై కీలక చర్చ**

**తుమ్మల ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్**



**అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రతినిధి:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరుగుతున్న ప్రధాన అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, పెండింగ్ పనుల పరిష్కారం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. గురువారం సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి దిశానిర్దేశకంగా నిలిచింది. ఖమ్మం జిల్లా అభివృద్ధి బాటలకు మంత్రి తుమ్మల సూచించిన అన్ని ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రి భట్టి గారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నేషనల్ హైవే పనుల పురోగతి, ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ స్థాపన, భద్రాచలం కరకట్ట విస్తరణ పనుల, పలు గ్రామీణ రహదారులు, నీటిపారుదల, విద్యుత్ మరియు భూసేకరణ సంబంధిత అంశాలు కూడా చర్చకు వచ్చాయి. అభివృద్ధి ఎజెండాగా సాగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూ సేకరణ అంశం ప్రధాన చర్చగా నిలిచింది. మంత్రి తుమ్మల ఈ అంశాలపై పూర్తి వివరాలు అందించి, సంబంధిత శాఖలు తక్షణ చర్యలు చేపట్టేలా సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరారు. ప్రాజెక్టు పరిధిలో రైతుల భూ సేకరణలో ఎదురవుతున్న సమస్యలను మంత్రి తుమ్మల వివరంగా సీఎం దృష్టికి తీసుకెళ్లారు. భూ సేకరణ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని మంత్రి తుమ్మల సీఎంను కోరగా తక్షణమే విడుదల చేయాలని ఆదేశించారు. రైతుల ప్రయోజనాలు కాపాడుతూ, పనులను వేగంగా పూర్తి చేసే దిశగా స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం%-%భద్రాద్రి జిల్లాల్లో సాగునీరు విస్తీర్ణం గణనీయంగా పెరగడం, వ్యవసాయ రంగం బలపడడం, రైతుల ఆదాయాలు పెరగడం వంటి అంశాలను ప్రస్తావించారు. రాష్ట్రానికి ఆర్థిక, సామాజికంగా సీతారామ ప్రాజెక్టు కీలక మలుపుగా నిలవనుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఖమ్మం – దేవరపల్లి, అమరావతి – నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవేల భూసేకరణకు అడ్డంకులు తొలగించాలని రెవిన్యూ యంత్రాంగాన్ని సీఎం ఆదేశించారు. ఈ నూతన హైవేల ఇరువైపులా ఎలక్ట్రికల్ పోల్స్ షిఫ్టింగ్ ను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి గారు విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్ ప్రాజెక్టులపై సమన్వయంతో పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు, అవసరమైతే ప్రత్యేక సమీక్షా సమావేశాలు నిర్వహించి సీతారామ ప్రాజెక్టు కెనాల్ పనులను శరే వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్తగూడెం ఎర్త్ సైన్స్ స్ యూనివర్సిటీ నూతన భవనాల నిర్మాణానికి రూ.1000 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించినట్టు మంత్రి తెలిపారు. మొదటి సరిగా ప్రారంబిస్తున్న మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ స్ యూనివర్సిటీ తరగతులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు మంత్రి తుమ్మల ఆహ్వానించగా, ఎన్నికల కోడ్ ముగియగానే తగు సమయం చూసుకొని వస్తానని తెలిపారు. భద్రాచలం కరకట్ట విస్తరణ పనుల గురించి గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు ఉపముఖ్యమంత్రి గారికి వివరించి భద్రాచలం పట్టణాన్ని శాశ్వతంగా గోదావరి వరద నుండి విముక్తి చేయడానికి తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి తుమ్మల చేసిన ప్రతిపాదనలపై సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. ప్రజల అంచనాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగించడమే ప్రభుత్వ లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం అవసరమైన నిధులు మంజూరు చూస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

# రికవరీ ఏజెంట్స్ వేదించడం చట్టవిరుద్ధం

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09:**

లోన్ ఇచ్చిన వాళ్లు (లెండర్లు లేదా రికవరీ ఏజెంట్లు) ఇల్లు వద్దకు వచ్చి హరాస్ చేస్తే (హింసాత్మకంగా ప్రవర్తిస్తే, బెదిరిస్తే, తిట్లు తిట్టితే లేదా అనవసరంగా ఒత్తిడి చేస్తే), మీరు వెంటనే ఈ చర్యలు తీసుకోవచ్చు:

పోలీస్‌లో కంప్లయింట్ ఇవ్వండి

వాళ్లు బెదిరించటం, వాగ్ధాటి చేయటం, ఇంటికి రావటం ద్వారా మానసిక హింస కలిగిస్తే, ఇది కానూనుకు విరుద్ధం. మీరు: నీరీయెస్ట్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి కంప్లయింట్ ఇవ్వండి.కంప్లయింట్‌లో, వారి పేరు, తేదీ, సమయం, ఎలా హింసించారు అనే వివరాలు చెప్పండి. ఎవరైనా సాక్ష్యంగా ఉన్నారంటే వారి వివరాలు కూడా ఇవ్వండి. వీలైతే వారి మాటలు లేదా బిహేవియర్‌ను వీడియో లేదా ఆడియోగా రికార్డ్ చేయండి (ఒత్తిడిని ప్రూవ్ చేయడానికి).ఆర్బిఐ (రిజర్వు రిసీవర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) నిబంధనలు చట్టబద్ధం చేస్తాయి. బ్యాంకులు అండ్ ఫైనాన్స్ కంపెనీలు రికవరీ ఏజెంట్లను పంపినా, వాళ్లు బద్రతగా, మర్యాదగా ప్రవర్తించాలి. ఉదయం ఏడు గంటల నుండి రాత్రి 7 గంటల మధ్య మాత్రమే కలవాలి. హింస, బెదిరింపులు, కుటుంబ సభ్యుల్ని అవమానపరచడం చేయకూడదు. మీపై ఒత్తిడి పెడితే, మీరు ఆర్బిఐ కి ఈ విధంగా ఫిర్యాదు చేయవచ్చు: ఆర్బిఐ ఫిర్యాదు పోర్టల్: https://cms.rbi.org.in


లేదా బ్యాంక్ /ఎన్ బి ఎఫ్ సి గ్రీవెన్స్ రెడ్రెస్ సెల్‌కి ఈమెయిల్ లేదా లేఖ రాయండి.

లీగల్ నోటీస్ లు పంపించవచ్చు

ఒక అడ్వకేట్ సహాయంతో, మీరు ఆ రికవరీ ఏజెంట్ లేదా కంపెనీకి లీగల్ నోటీస్ పంపించవచ్చు "ఇలాగే చేస్తే కోర్టులో కేసు వేస్తాం" అని. కోర్టులో కేసు వేయవచ్చు,

సివిల్ కోర్టులో: మానసిక హింసకు నష్టపరిహారం కోసం

క్రిమినల్ కోర్టులో: బెదిరింపులు, మహిళలపై దౌర్జన్యం ఉంటే, ఐపీసీ సెక్షన్ల ప్రకారం కేసు వేయవచ్చు (ధారా 506 బెదిరింపు, 509 %-% మహిళలపై అసభ్య ప్రవర్తన, మొదలైనవి).



మీ రీపేమెంట్ సమస్యలు ఉంటే మీ ఫైనాన్షియల్ పరిస్థితి బాగా లేకపోతే, మీరు:

బ్యాంకుతో నేరుగా మాట్లాడి రిస్ట్రక్చరింగ్ లేదా మోరేటోరియం అడగండి. విత్ మ్యూచువల్ అగ్రిమెంట్, కొత్త రీపేమెంట్ ప్లాన్ తీసుకోండి. మధ్యవర్తిత్వం కోసం బ్యాంకింగ్ ఓంబుడ్స్‌మన్ సాయం తీసుకోండి.

మీ హక్కులు మీకు తెలుసుండాలి

ఇంటికి రావడం, బెదిరించడం, కుటుంబ సభ్యులతో అసభ్యంగా ప్రవర్తించడం చట్టబద్ధం కాదు. మీరు బెదిరించబడిన ఫీలవుతున్నా, వెంటనే సహాయం తీసుకోండి.

సెంటర్ ఫర్ లీగల్ ఎయిడ్ అండ్ సోషల్ అవేర్నెస్ –అడ్వకేట్ రాజలింగు మోతె

## "వేతనాల కోసం అవస్థలు...

### - 1962 మొబైల్ అంబులెన్స సిబ్బంది....

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్, 09,**



నారాయణపేట జిల్లా:సంచార పశు వాహనాల ద్వారా సేవలు అందిస్తున్న 1962 సిబ్బందికి గత మూడు నెలలుగా జీతాలు రాక ఇక్కట్ల పాలవుతున్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1962 వాహనాలు 14 అందుబాటులో ఉన్నాయి ఇవి మూగజీవులకు ఎటువంటి ఆపద వచ్చిన 1962 నెంబర్కు కాల్ చేసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ ప్రథమ చికిత్స అందించి అవసరమైనటువంటి మందులను అందించి మూగజీవుల పాలిట ఆపద్బాంధవులుగా ఆదుకుంటున్నారు.ఇందులో పని చేసే సిబ్బందికి గత మూడు నెలలుగా జీతాలు రాక కుటుంబ పోషణ భారమై పిల్లల చదువులకు ఫీజులు చెల్లించలేక ఆర్థికంగా అప్పులలో కూరుకొని పోయి ఉన్నారు.వచ్చే అరకొర జీతాలతో సిబ్బంది అష్ట కష్టాలు పడుతుంటే సమయానికి జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి 1962 సిబ్బంది యొక్క 3 నెలల జీతాలను విడుదల చేయాలని సిబ్బంది వేడుకుంటున్నారు. అంబులెన్స్ లో డాక్టర్ మరియు పారవేట్ మరియు కెప్టెన్ హెల్పర్ నలుగురు సిబ్బంది పనిచేస్తున్నారు.ప్రతి నెల క్రమం తప్పకుండా జీతాలు వస్తే ఇబ్బందులు పడకుండా బాధ్యతగా ఉద్యోగం చేసుకోవడానికి అవకాశం ఉంటుందని సిబ్బంది పేర్కొంటున్నారు.ప్రతినెలా సిబ్బందికి జీతాలకు ఇదేవిధంగా ఇబ్బందులకు గురైతే అవసరమైతే మెరుపు సమ్మెకు దిగుతామని సిబ్బంది తెలియజేశారు.తమ యొక్క పరిస్థితిని అర్థం చేసుకొని సరైన సమయంలో ప్రభుత్వం నుంచి జీతాలు ఇవ్వాలని సిబ్బంది ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు సకాలంలో పూర్తి చేయాలి

### పల్లెగడ్డ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన....

### నారాయిణపేట జిల్లా అధికారి హరి ప్రసాద్....






**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09,**

ఇందిరమ్మ ఇండ్లను సకాలంలో పూర్తి చేయాలని నారాయణపేట జిల్లా హౌసింగ్ బోర్డ్ అధికారి హరిప్రసాద్ కోరారు. గురువారం నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పల్లెగడ్డ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లను పెండింగ్లో ఉన్న ఇండ్లను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సకాలంలో ఇందిరమ్మ ఇండ్లను పూర్తి అయ్యేలా చూడాలని అధికారులను ఆయన కోరారు. ఈ తనిఖీలో పల్లెగడ్డ గ్రామపంచాయతీ కార్యదర్శి శైలజ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియ వేగవంతం చేయాలి..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09:**



జిల్లాలో జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేసి, ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 23 లోపు మ్యానువల్ స్కావెంజర్స్ పై అభ్యంతరాలు అందించాలి.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

అక్టోబర్ 23 లోపు మ్యానువల్ స్కావెంజర్స్ పై అభ్యంతరాలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సుప్రీం కోర్టు ఉత్తర్వులు, భారత ప్రభుత్వం జారీ చేసిన మాన్యువల్ స్కావెంజర్స్ యొక్క మార్గదర్శకాలను అనుసరించి మాన్యువల్ స్కావెంజర్స్ రిహాబిలిటేషన్ చట్టం 2013 ప్రకారం మాన్యువల్ స్కావెంజర్ సర్వే కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా స్థాయి అధికారులు నిర్వహించిన సర్వేలో ఖమ్మం జిల్లాలో ఎటువంటి మ్యానువల్ స్కావెంజర్స్ గుర్తించలేదని తెలిసిందని దీనిపై ఏదైనా అభ్యంతరాలు ఉంటే అక్టోబర్ 23 సాయంత్రం 5.00 గంటల లోపు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి కార్యాలయం, కలెక్టరేట్, రూమ్ నెంబర్ %ూ%-34 నందు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.అక్టోబర్ 23 సాయంత్రం ఐదు గంటల వరకు ఎటువంటి అభ్యంతరాలు రాకపోతే ఖమ్మం జిల్లాను మాన్యువల్ స్కావెంజర్స్ లేని జిల్లాగా ప్రకటించడం జరుగుతుందని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.



# ఎన్నికల నిర్వహణలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి







### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09:**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని మందమర్రి, తాండూర్, బెల్లంపల్లి మండల కేంద్రాలలో గల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను సందర్శించి నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం విడుదల చేసిన కార్యచరణ ప్రకారం నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అర్హత గల ప్రతి ఒక్కరూ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ ఎన్నికల సంఘం ఆదేశాలకు లోబడి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ద్వారక నగర్ సెక్టార్ లో "పోషణ మాసం".





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం అర్బన్ ద్వారకా సెక్టర్ లో, పోషణ మాసం లో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాల కార్యక్రమం ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రసన్న మూడు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం సిడిపిఓ వీరభద్రమ్మ చేశారు ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నెల రోజులపాటు శ్రీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 16 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం నిర్వహిస్తారని అన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా పోషక ఆహార సందేశాన్ని ప్రతి ఇంటికి పంపనున్నారు అందుకు సంబంధించి నెల రోజులపాటు అంగన్వాడి కేంద్రాల్లో పాఠశాలలో కార్యక్రమాలు నిర్వహించనున్నారు చిన్నారులు బాలింతలు గర్భిణీలలో పోషకాహార లోపాల్ని నివారించేందుకు పోషణ మాసం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ వీరభద్రమ్మ, సూపర్వైజర్ రాధిక, సమ్రిన్, అంగన్వాడి టీచర్లు గర్భిణీలు బాలింతలు మదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ స్థావరాలపై టాస్క్ ఫోర్స్ మరియు భద్రాచలం పోలీసుల సంయుక్త దాడులు

**అక్షర కలం /భద్రాచలం**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు దీపావళి టపాసుల అక్రమ నిల్వలపై ఈ రోజు జిల్లా టాస్కోర్స్ మరియు భద్రాచలం పోలీసులు సంయుక్తంగా దాడులను నిర్వహించడం జరిగింది.భద్రాచలం పట్టణంలోని భగవాన్ దాస్ కాలనీ,ఇండస్ట్రీయల్ ఏరియా మరియు గ్యాస్ గౌడన్ ఏరియాలలో జనావాస ప్రాంతాలలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన నలుగురు వ్యక్తులపై భద్రాచలం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడమైనది.సుమారుగా పది లక్షల రూపాయల విలువ గల దీపావళి టపాసులను స్వాదీనం చేసుకున్నారు.ఎవరైనా అనుమతులు లేకుండా,నియమ నిబంధనలను పాటించకుండా



దీపావళి టపాసులను అక్రమంగా నిల్వ ఉంచితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాచలం సీఐ నాగరాజు తెలిపారు.ఈ విధంగా నివాస ప్రాంతాలలో ఉంచిన నిల్వల వలన గతంలో చాలా చోట్ల అగ్ని ప్రమాదాలు సంభవించి అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం జరిగింది.ప్రజాహితార్థం ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఎవరైనా ఈ విధంగా టపాసులను అక్రమంగా నిల్వ ఉంచినట్లు తెలిస్తే వెంటనే డయల్ వందకు గానీ,స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించాలని టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ మరియు సీఐ నాగరాజు కోరారు.ఇట్టి దాడులలో టాస్క్ ఫోర్స్ సీఐ రమాకాంత్,ఎస్సైలు ప్రవీణ్,రామారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## నవంబర్ పదహారు న లక్షలాది మందితో చలో ఉట్నూర్ కి పిలుపు

**అక్షర కలం /భద్రాచలం**

చట్టబద్ధతలేని లంబాడా మరియు ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడంపై ఆదివాసి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని ఈ విషయంపై దీర్ఘకాలిక ఉద్యమానికి అన్ని ఆదివాసి ఉద్యోగ ఉపాధ్యాయ విద్యార్థి మహిళ సంఘాలు సంఘటితమై దీర్ఘకాలిక సమరశీల పోరాటాల సిద్ధమవుతున్నట్లు ఆదివాసి సంఘాల జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన పునే%ూ%మ్ శ్రీనివాస్ తెలిపారు భద్రాచలంలో జరిగిన జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో పలువురువ్యక్తులుచట్టబద్ధతలేనిలంబాడాలు మరియు మైదాన ప్రాంత తెగులు అక్రమ పద్ధతుల్లో ఎస్టీ జాబితాలో చేర్చడం పట్ల ఇది చారిత్రిక తప్పిదమని కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఈ చర్య నాడు జరిగిందని ఈ సంఘటనను తిరిగి సరి చేయాల్సిన బాధ్యత నేటి పాలకవర్గాల పై ఉందని సభా వేదిక తరపున పరువు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇండో ఆర్యన్ మైదాన ప్రతి గిరిజనులు వివిధ రాష్ట్రాల్లో వివిధ రకాలుగా అనగా చౌహన్, రాజపుటు, బంజారా సుగాలి కైతలంబాడి ఉన్న వీరు ఆదివాసి సమాజంలో హక్కులు రిజర్వేషన్లు ఉద్యోగ ఉపాధి సహజ వనరులు భూమి తదితర గత యాభై సంవత్సరాలుగా అక్రమ పద్ధతిలో





అనుభవిస్తున్నారని వెంటనే వారిని ఎస్టీ జాబితాలో నుండి తొలగించుటకు తెలంగాణ వ్యాప్తంగా విస్తృతమైనటువంటి ఆదివాసి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని తెలిపారు. నేటి నుంచి ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని నీతిగా నిజాయితీగా నిబద్ధతతో శాంతియుతంగా ఉద్యమ ప్రణాళిక చేపడతామని జాబ్ చైర్మన్ పుణ్యం శ్రీనివాస్ తెలిపారు. భద్రాచలంలోని ఆదివాసి అభిదేవంలో జరిగిన ఈ సమావేశంలో పలు సమరాల నాయకులు పాల్గొని వారికి అభిప్రాయాన్ని ప్రజాస్వామ్యత%శీ% గ తెలియపరిచారు. ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవ సలహాదారులుగా కొరసా వెంకటేశ్వర్లు, సో%శీ%దే వీరయ్య, చందా లింగయ్య దొర, రమణాల లక్ష్మయ్య, చిట్టిబాబు, గుండు శరత్, కల్లూరి జయ బాబు ఎన్నికవ్వగా జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గా పునే%శీ% శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా వట్టం ఉపేందర్ వైస్ చైర్మన్ లుగా కోవా దౌలత రావుముఖాసి, పాయ%శీ% సత్యనారాయణ, ముర్ల రమేష్, వాసం రామకృష్ణ దొర, నరసింహమూర్తి ఆర్గనైజింగ్ సెక్రటరీగా ముర్రం వీరభద్రం, మడి సాయిబాబు(కోశాధికారి), నాగరాజు, సమ్మయ్య, సర్వేషు, మహిళా ప్రతినిధులుగా కుంజా రమాదేవి ,కణితి రాధా జాయింట్ యాక్షన్ కమిటీ అధికార ప్రతినిధులుగా ఉకే రవి, సోయ%శీ% కన్నరాజు స్టీరింగ్ కమిటీ సభ్యులుగా కురసా నరేష్, రాయ్ సిడం జంగ్ పటేల్, జగ్గా పుల్లయ్య, పాయం రవి వర్మ, పునేం కృష్ణ, పూనం వీరభద్రం, కొమరం కుమార్, సోడే వెంకట్, కడప వామన్ రావు, రామారావు, చందా నరసింహారావు, కనక యాదవరావు, విద్యార్థి మహిళ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ లు అనుబంధంగా పనిచేస్తాయని వారందరితో ఈ యొక్క డిమాండ్ ని సాధిస్తామని ఈ సందర్భంగా వక్తులందరూ పేర్కొన్నారు. తొలత రాణి దుర్గావతి విగ్రహానికి పూలమాలలు వేసి నీవాలి అర్పించారు. కోయ, గోండు , కొండారెడ్డి, నాయక పోడు, చెంచు, మన్నువారు,అంధ,తోటి తెగల ప్రతినిధులు పాల్గొన్నారు.భవిష్యత్తు కార్యచరణ నవంబర్ పదహారు రెండు వేల ఇరవై ఐదు న జరిగే చలో ఉట్నూర్ ద్వారా ఆదివాసి సమాజానికి తెలియపరుస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## సంబంధిత టీచర్లు,వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి.మునిగల శివ ప్రశాంత్

**అక్షర కలం /భద్రాచలం**



భద్రాచలం పట్టణంలో ఎస్సీ బాలికల హాస్టల్ లో పదవ తరగతి చదువుతున్న చదువుతున్న విద్యార్థి నీ ఆత్మహత్య ప్రయత్నం చేయడం దారణమని వారు అన్నారు. ఈ ఆత్మహత్య ప్రయత్నం భద్రాచలం గర్ల్స్ హై స్కూల్లో చేస్తుంటే టీచర్లు ఏం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితిలో విద్యార్థులు ఉన్నారని వారన్నారు. వార్డెన్, టీచర్లు విద్యార్థుల మానసిక పరిస్థితి తెలుసుకోకుండా విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకోకుండా వ్యవహరించడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మానసికంగా పడుతున్న బాధలపై వారికి అవగాహన కల్పించి చదువులని ముందుకు కొనసాగించాలని విద్యార్థి ఆత్మహత్య ప్రయత్నానికి కారకులనీ కఠినంగా శిక్షించాలని వార్డెన్ క్లాస్ టీచర్లపై చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యు మాండ్ చేస్తుంది. విద్యార్థులు చదువును కొనసాగించాలంటే హాస్టల్లో సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల వారు ఇబ్బందికి గురై తల్లిదండ్రులకు చెప్పు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు హాస్టల్ వార్డెన్ పై జరిగిన ఘటనపై విచారణ చేసి కారుకులైన వారిని శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

## వాన పడిందా చిత్తడి ,చిత్తడి..

- ప్రత్యామ్నయ చర్యాలు పట్టించుకోని అధికారులు
- ధన్వాడ ఎమ్మార్సీ కార్యాలయం బురద మయంం
- ఆదర్శ పాఠశాలలో వర్షం నీళ్లు
- ఆదర్శ పాఠశాలకు వెళ్లే రహదారిలో వర్షం నీళ్లు



**అక్షర కలం/ నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్,09.**



దన్వాడ,: ధన్వాడ పేరకు మాత్రమే మండల కేంద్రం పేరు గొప్ప ఊరు దిబ్బగా ఉంది. గత వారం రోజుల నుంచి వర్షలు విపరీతంగా కురుస్తుండటంతో కొన్ని ఏరియాల్లో రోడ్లపై నడవలేని పరిస్థితులు ఉన్నాయి. చినుకుపడిందే అంటే చాలు రోడ్లన్ని చిత్తడి చిత్తడిగా మారుతున్నాయి. నడవలేని స్థితిలో రహదారులు తయారైతున్నప్పటికి ఎవ్వరు పట్టించుకోవడం లేదు. పలుమార్లు అధికారులు, పాలకులకు చెప్పిన ఎవ్వరు పట్టించుకోలేదు. దీనికి తోడుగా ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయల్లోను వర్షకాలంలో ఎక్కడ పడితే అక్కడ వర్షం నీరు చేరి కుంటలను తలపిస్తుంది. ఆదర్శ పాఠశాలకు వెళ్లే రోడ్డ పూర్తిగా అద్వాన్నంగా తయారైంది. వర్షం నీళు రోడ్డ మొత్తంగా నిలిచిపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు నడవలేని స్థితిలో ఏర్పాడింది. ఆదర్శ పాఠశాల ఆవరణలోను వర్షం నీరు చేరి కుంటల తలపిస్తుంది. ఆదేవిధంగా ఎమ్మార్సీ కార్యాలయం వద్ద అయితే అంతా బురదమయంగా మారడం వల్ల కార్యాలయంలోకి వెళ్లలేని స్థితిలో తయారైంది బాలుర పాఠశాలలోనను పరిస్థితి అదేవిదంగా తయారైంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లి రహదారిలో సైతం వర్గం నీరు నిలిచిపోయింది. ఇలా ధన్వాడలో ఎక్కడ చూసిన రోడ్డ న్ని చిత్తడిగా మారాయి. పాలకులు ఎవ్వరు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైన స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## బీసీల నోటికాడి ముద్ద లాక్కుంటున్న అగ్రకుల నాయకులు.

- బీసీలు తిరగబడక పోతే రాజకీయ బానిసత్వం తప్పదు.



**అక్షర కలం /నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్, 09.**

నారాయణ పేట్ జిల్లా కేంద్రం లో బీసీ జాగృతి సేన జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా బీసీ ల కు రిజర్వేషన్ లు అమలు కాకుండాఅడ్డుకొని బీసీలను రాజకీయంగా అణచివేసిన అగ్రకుల నాయకులు ముఖ్యమంత్రి పదవితో పాటు ప్రభుత్వ అనుసంధాన నామినేటెడ్ పదవులలో స్థానిక సంస్థలలో కూడా లో బీసీలను అణచి వేస్తూ బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే చూశారని అన్నారు, కనీసం స్థానిక సంస్థల ఎన్నికలలో అయినా 42 శాతం రిజర్వేషన్ల అమలయితే కిందిస్థాయి పాలనలో అయినా భాగస్వామ్యం దక్కుతుందని ఆశించిన బీసీలు ఆశలపై నిప్పులు కక్కిన రెడ్డి జాగృతి నాయకులు మాధవరెడ్డి, కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లను అడ్డుకోవడం వెనక బీసీ వ్యతిరేక శక్తులు పనిచేశాయని బీసీలకు రాజకీయంగా తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధతతో కూడిన రిజర్వేషన్ల అమలుకు కృషిచేయకుండా కోర్టు స్టే ఇవ్వడానికి పరోక్షంగా కారణమైందని మండి పడ్డారు. అధికార పార్టీ లో పనిచేస్తున్న బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీకి సభ్యత్వానికి రాజీనామా చేసి బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి కదలి రావాలని కోరారు.ఈ కార్యక్రమం లో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు, ఎడ్ల కుర్మయ్య, రాజు, సతీష్, గోవింద్, జనార్ధన్, రాములు, ఎల్లప్ప, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీని కలిసిన పేట ఎస్పీ.

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ .
- జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం

**అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్,09.**

గురువారం రోజు డీజీపీ ప్రధాన కార్యాలయంలోతెలంగాణ రాష్ట్ర శ్రీ బి. శివధర్ రెడ్డి గారినీ పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.డీజీపీ నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వినీత్ శుభాకాంక్షలు తెలియజేసి, జిల్లా పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ నారాయణపేట జిల్లా ప్రజల భద్రత, మహిళా రక్షణ,సైబర్ నేరాల నియంత్రణ మరియు సాంకేతికత ఆధారిత పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు.



# జిల్లాలో పర్యటించిన సాధారణ పరిశీలకురాలు

**జిల్లాలో మొదటి విడత ఎంపిటిసి,జడ్పిటిసి ఎన్నికల నామినేషన్ల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మీ.**

**ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా నల్గొండ జిల్లా సాధారణ పరిశీలకురాలుగా రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి, కోర్ర లక్ష్మిని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమించింది.ఈ మేరకు గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి తో సమావేశమై మొదటి విడత ఎన్నికలు జరగనున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాల నామినేషన్ల నోటిఫికేషన్, నామినేషన్ల ఏర్పాట్లపై చర్చించారు. ఎంపిటిసి, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కగా అమలు చేసేందుకు తీసుకున్న చర్యలు, పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పన, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.**













**నల్లగొండ అక్టోబర్ 9 అక్షర కలం ప్రతినిధి :**

అనంతరం ఆమె నల్గొండ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్ కేంద్రాలలో ఏర్పాట్లను తనిఖీ చేశారు. హెల్ప్ డెస్కులు, రిటర్నింగ్ అధికారి చాంబర్, నామినేషన్ల స్వీకరణకు ఏర్పాటుచేసిన టేబుళ్లు, ఇతర సౌకర్యాలను ఆమె పరిశీలించారు. అనంతరం కనగల్ ఎంపిడిఓ కార్యాలయంలో మొదటి విడత ఎంపిటిసి, జడ్పిటిసి నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను తనిఖీ చేశారు.ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల సందర్భంగా మొదట విడత ఎన్నికలు నిర్వహించనున్న ఎంపిటిసి, జడ్పిటిసి వివరాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మికి తెలియజేస్తూ... నల్గొండ జిల్లాలో మొదటి విడతున నల్గొండ, దేవరకొండ డివిజన్లలోని 18 మండలాలు, 196 ఎంపీటీసీ స్థానాలకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, నోటిఫికేషన్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని, నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, నామినేషన్ల సందర్భంగా పాటించవలసిన నియమ, నిబంధనలను ఇదివరకే రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయడం జరిగిందని, ఆర్వోలు, ఏఆర్వోలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, నామినేషన్ కేంద్రం వద్ద 100 మీటర్ల పరిధిలో పాటించాల్సిన నియమ నిబంధనలు, నామినేషన్ వేసే సమయంలో అనుమతించే వారి సంఖ్య , తదితర అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలిపామని, గురువారం నుండి నామినేషన్లు ప్రారంభమైనందున ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు వాటి విధులను ప్రారంభించాయని, ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైనంత సిబ్బందిని ముందే గుర్తించి శిక్షణ ఇవ్వడం జరిగిందని, శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా జిల్లా ఎస్పీ ద్వారా భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, జిల్లాలో ఎంపీటీసీ, జడ్పిటిసి,గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేసినట్లు వివరించారు. ఇన్చార్జి డిఆర్ఓ, నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి,స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి రాజ్ కుమార్, జడ్పి సీఈవో శ్రీనివాసరావు, డిపిఓ వెంకయ్య, పరిశీలకుల నోడల్ ఆఫీసర్ పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ రమేష్ ,తదితరులు ఉన్నారు.

## 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ కాన్ఫరెన్స్







**అక్షర కలం/ ప్రతినిధి :**

నార్త్ అమెరికా ఖండంలోని బార్బడోస్ దేశ రాజధాని బ్రిడ్జిటౌన్ లో జరుగుతున్న 68 వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నతెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, డిప్యూటీ చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ గారు, లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, అధికారులు.మొదటిరోజు జరిగిన రిజిస్ట్రేషన్ మరియు పరిచయ కార్యక్రమాలలో భారతదేశ లోక్ సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా, రాష్ట్రాల స్పీకర్లు, చైర్మన్లతో కలిసి పాల్గొన్న తెలంగాణ శాసన మండలి బృందం .

## ప్రజా సమస్యలపై నికరంగా నిలబడి పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**నల్లగొండ అక్టోబర్ 09 (అక్షర కలం) ప్రతినిధి :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నికరంగా పోరాటం చేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎంజిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు గురువారం నాడు సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా జిల్లా కమిటీ సభ్యుల, మండల కార్యదర్శుల సంయుక్త సమావేశం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాది ఐలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎంని ప్రజలు ఆదరించి పోటీ చేసే అన్ని స్థానాల్లో గెలిపించాలని కోరారు. సర్పంచ్, వార్డు మెంబర్లు, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాల్లో సిపిఎం పోటీ ఉంటుందని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం ను ప్రజలు గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లాలో పేద, మధ్యతరగతి ప్రజలకు , కార్మికులకు, రైతు కూలీలకు రైతులకు భూమి పట్టాలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించాలని, అటవీ భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా యువతకు ఉపాధి కల్పించాలని అనేక సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించామని గుర్తు చేశారు. కావున స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎంని గెలిపించాల్సిన అవసరం పేద మధ్యతరగతి ప్రజానీకానికి, కార్మిక వర్గానికి, రైతాంగానికి ఉన్నదని అన్నారు. గౌరవ హైకోర్టు నాలుగు వారాలు నోటిఫికేషన్ పై స్టే విధించినప్పటికీ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇంకా నిర్ణయం ప్రకటించలేదన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయంబట్టి జరిగే ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించడానికి కార్యకర్తలు సైతం గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారీ ఐలయ్య, సయ్యద్ హాశం శం, వి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ వైఫల్యంతో బీఆర్ఎస్‌లో చేరికలు

**రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలతో తెలంగాణ ప్రజలు మోసపోయారు**



**అక్షర కలం,ఆమనగల్లు :**

తెలంగాణలో అధికారం చేజికించుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలు, దొంగ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ మండిపడ్డారు. గురువారం కడ్తాల్ మండల కేంద్రంలో గడ్డమీద తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు సభ్యులు సీనియర్ నాయకులు విస్లవత్ అమ్మ నాయక్ దశరథ్ నాయక్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ లో చేయడం జరిగింది.వారికి బీఆర్ ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వాని ంచారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారం దక్కించుకోవడానికి ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ తో పబ్బం గడుపుతుందని అన్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన పథకాలు దేశానికి ఆదర్శమైతే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆ పథకాలను తుంగలో తొక్కేసిందని మండిపడ్డారు. కెసిఆర్ తెలంగాణను అభివృద్ధి చేసిన తీరుపట్ల ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరడం చూస్తుంటే జరగబోయే స్థానిక ఎన్నికల్లో విజయం సాధించినట్లే అని తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, డైరెక్టర్ సేవ్య నాయక్, మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్, హరిచంద్,శ్వేతబునాథ్, మాజీ ఎంపీపీ సువాలి, పంతు నాయక్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ,నాయకులు రమేష్ నాయక్, ఎల్లా గౌడ్, శ్రీను,మహేష్, మల్లేష్, కిషన్,పాండు, అంజద్,సరియా, రవి, దశరథ్, జైపాల్, జగన్, మల్లేష్, మదన్,నరేష్ పాల్గొన్నారు.

# ద మాస్టర్ మైండ్ హై స్కూల్ వద్ద తల్లిదండ్రుల ధర్నా...



**నల్గొండ, అక్షర కలం, ప్రతినిధి :**

నల్గొండ జిల్లా కేంద్రంలో గత కొన్ని రోజుల క్రితం స్కూల్ బస్సు కింద పడి చనిపోయిన చిన్నారి...స్కూల్లో సీజ్ చేసిన విద్యాశాఖ అధికారులు...సీస్ చేయడంతో పిల్లలను తల్లిదండ్రులు వేరే పాఠశాలలో విద్యార్థులను చేర్పించే ప్రయత్నం...విద్య సంవత్సరం ముగింపు దశలో ఉన్న పాఠశాలలో చేర్పించుకోవటం లేదని తల్లిదండ్రుల ఆవేదన...తమ పిల్లలకు మాస్టర్ మైండ్ స్కూల్ దిక్కు తప్ప మరొకటి లేదని స్కూల్ యాజమాన్యం పై నిరసన తెలుపుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు...మా పిల్లల భవిష్యత్తును కాపాడండి అంటూ నినాదాలు...కోర్టు నుంచి స్కూల్ ఓపెన్ చేసుకోవచ్చు అని ఆదేశాలు ఉన్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని అంటున్న స్కూల్ యాజమాన్యం...స్కూల్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం పరుస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు....మాస్టర్ మైండ్ స్కూల్ ని రీ ఓపెన్ చేసి పిల్లల భవిష్యత్తు కాపాడాలని కోరుకుంటున్నా విద్యార్థుల తల్లిదండ్రులు...స్కూల్ ముందలే బైఠాయించిన విద్యార్థుల తల్లిదండ్రులు...

# అరకొర వసతులతో బస్టాండ్... పట్టించుకొని ఆర్టీసీ అధికారులు

**ప్రయాణికుల అవస్థలు పట్టించుకొని అధికారులు.**

**అక్షర కలం, కొండమల్లేపల్లి.**






కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఉన్న బస్టాండు ఎల్లప్పుడు రద్దీగా ఉంటుంది కొండమల్లేపల్లి నాలుగు రోడ్ల కూడలి కావడం ప్రతిరోజు ఇక్కడికి వందల మంది ప్రయాణికులు వచ్చి పోతుంటారు. ఇదే అదునుగా చేసుకొని బస్టాండ్ ను వ్యాపార స్థలంగా మార్చారు. అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టోచినట్లు ఇదే అదునుగా చేసుకొని షాప్ యజమానులు ఒక్కో వాటర్ బాటిల్ వాళ్లకు నచ్చిన రేటుకు అమ్ముతున్నారు.అదే కాకుండా నాసరికం వాటర్ బాటిల్ల ను అముతున్నారు. విడ్డూరంగా లూజ్ వాటర్ ని అమ్ముతూ సొమ్ముచేసుకుంటున్న షాప్ యజమానులు అంతే కాకుండా టెండర్లకు వ్యతిరేకంగాప్రతి షాపులో వాటర్ బాటిల్లు అమ్ముతున్నారు. క్యాంటీన్ యజమాని టిఫిన్ సెంటర్ భోజనాలతోపాటు నీళ్లను అమ్మడం అదే కాకుండా వంటలను బయట వండడం బస్టాండ్ మొత్తం పొగతో నిండిపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని దీనిపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రయాణికులు కోరుతున్నారు. బస్టాండ్ లో ఏర్పాటుచేసిన ఫ్రిడ్జ్ పనిచేయక నెలలు గడుస్తున్నా పట్టించుకు నే నాధుడే కరవయ్యాడు.

# ఓటు చోర్ పై సంతకాల సేకరణను విజయవంతం చేయాలి

**ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్**

**నల్గొండ పట్టణంలోని 31 వార్డులో సంతకాల సేకరణ**

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

**నల్లగొండ, అక్టోబర్ 9 అక్షర కలం ప్రతినిధి:**





నల్లగొండ బిజెపి చేస్తున్న ఓటు చోర్ సంతకాల సేకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. గురువారం నల్గొండ పట్టణంలోని 31వ వార్డులో ఓట్ చోర్ పై పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గురి శ్రీనివాస్ రెడ్డితో కలిసి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ బిజెపి ఓట్ చోర్ తో ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో అధికారంలోకి రావాలని చూస్తుందని ధ్వజమెత్తారు. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రంలో కూడా ఓట్ చోర్ కు పాల్పడిందని విమర్శించారు. రాత్రికి రాత్రి 60 లక్షల ఓట్లు నమోదు చేసిందని ఆరోపించారు. దీనిని నిరసిస్తూ ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టడం జరిగిందని తెలిపారు. రాహుల్ గాంధీ పిలుపుమేరకు టిపిసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజ్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు టిపిసిసిజిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, గ్రామాలలో ఓట్ చోరిపై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతి గ్రామంలో 100కు పైగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించి రాష్ట్రపతికి, ఎన్నికల కమిషన్ కు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల 15 వరకు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, పార్టీ శ్రేణులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాగ, ఓట్ చోర్ పై నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మనిమద్దె సుమన్, పలువురు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు జిల్లా యంత్రాగం సిద్ధం

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్.**

**నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్.**

**అక్షర కలం/ నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09.**










స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ నారాయణ పేట జిల్లాలో తొలి విడత ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్ లు జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నారాయణపేట జిల్లా పరిధిలోని 8 మండలాలు దామరగిద్ద, నారాయణ పేట, ధన్వాడ, మరికల్, కోస్గి, కొత్తపల్లి, గుండుమల్, మద్దూరు జెడ్పీటీసీ స్థానాలతో పాటు, పై మండలాల పరిధిలోని 82 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో నారాయణపేట ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెడ్పీటీసీ, నారాయణపేట క్లస్టర్ పరిధిలోని పేరపళ్ళ, సింగారం, బైరంకొండ ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను, అలాగే నారాయణ పేట మండలం జాజాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాజాపూర్– 1, జాజాపూర్ – 2, శేర్నపల్లి ఎంపీటీసీ నామినేషన్ కేంద్రాలు, అలాగే దామరగిద్ద మండల కేంద్రంలోని జెడ్పీటీసీ, క్లస్టర్ పరిధిలోని ఎంపీటీసీ స్థానాల నామినేషన్ కేంద్రాలను ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారా అని పరిశీలించారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా? లేదా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని ఆర్.ఓలను ఆదేశించారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామినేషన్ పత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలక జిల్లా యంత్రాంగం సిద్ధం

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ సెప్టెంబర్ 29 వ తేదీన షెడ్యూల్ విడుదల చేసిందని వెల్లడించారు.అందులో భాగంగా జిల్లాలో మొదటి విడతలో 8జడ్పీటీసీలు స్థానాలు, 82 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు చేసిన హెల్ప్ డెస్క్ లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించామని వివరించారు.ఇప్పటికే ఎన్నికల నేపథ్యంలో ఆర్ఓ, ఏఆర్ఓలకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని, జోనల్, మండల ఆఫీసర్లు, ఎంసీసీ నోడల్ ఆఫీసర్లు, ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను నియమించి శిక్షణ పూర్తి చేశామని పేర్కొన్నారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను విధులు నిర్వర్తిస్తున్నాయని తెలిపారు. అన్ని ఆర్ఓ కార్యాలయాల్లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, ఎన్నికకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో పెట్టాలని, నామినేషన్ల స్వీకరణ ఇతర వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.


# కోర్టు స్టేతో..... కంగు తిన్న పార్టీలు......

**- పోటీలో నిలబడే అభ్యర్థుల ఆశలు అడియాశలు..**

**- స్థానిక ఎన్నికలు నాలుగు వారాలు వాయిదా...**

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి , అక్టోబర్, 09.**

స్థానిక సంస్థ ఎన్నికలు నోటిఫికేషన్ తో గ్రామాల్లో రాజకీయం రసవత్తరంగా మారే సమయంలో ఒక్కసారిగా కోర్టు స్టే తో రాజకీయ పార్టీలు కంగు తిన్నాయి ప్రధానంగా అధికార పార్టీకి మరోసారి ఇబ్బంది పరిస్థితి ఏర్పడింది ఎన్నికలకు సర్వం సిద్ధం చేసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన ఎట్టకేలకు కోర్టు స్టే ఇవ్వడం పట్ల పోటీలో నిలబడే అభ్యర్థుల ఆశలు అడియాశలు అయ్యాయి స్థానిక ఎన్నికలు మొదటి నుంచి కోర్టు స్టే వస్తుందని ప్రతిపక్ష పార్టీలు అభ్యర్థుల ఎంపికపై ఎలాంటి కశరథ్ చేయకుండా ఎన్నికలు ఎలాగైనా వాయిదా పడతాయి గ్రామాల్లో బలంగా ప్రచారం జరిగింది ఎట్టకేలకు అలాగనే జరగడంతో గ్రామాల్లో రాజకీయం చల్లబడింది.వారం నుంచి జిల్లాలోని 18 మండలాల్లో ఎంపీటీసీ జడ్పిటిసి ఎంపీపీ అభ్యర్థుల కశరత్తుపై రాజకీయ పార్టీలు పల్లెల్లో అభ్యర్థుల వేటలో నిమగ్నమైనారు కానీ కోర్టు స్టే వస్తుందని అన్ని రాజకీయ పార్టీల నాయకులకు ముందుగానే తెలుసు అధికార పక్షానికి ముందుగానే సమాచారం ఉందని అందుకే అభ్యర్థుల ఎంపికపై నిర్లక్ష్యంగా వ్యవహరించాలని వివిధ పార్టీల నాయకులు చర్చించుకున్నారు ఒకవేళ ప్రభుత్వం పక్క ఎన్నికల నిర్వహించిన మహారాష్ట్ర తరహాలోనే గెలిచిన అభ్యర్థుల ఎన్నిక చల్లదనే ప్రచారం కూడా పల్లెల్లో వ్యాపించింది అందుకు పోటీకి నిలబడే అభ్యర్థులు ఆసక్తి చూపకపోవడం విశేషం.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955